
మహామాయ - 20
ఛద్మవేషి
50

మహామాయ-20

# ఛద్మవేషి

రచన

కనకమేడల

VIGNANA SAHITI
MADRAS-17

ప్రథమ ముద్రణ
జూన్ 1957

## పాఠకులకు, ఏజెంట్లకు

వెనుకటి భాగాలన్నీ ఉన్నాయా అని చాల మంది అడుగుతున్నారు. అన్ని భాగాలూ మా వద్ద ఉన్నాయి. ఒక్కొక్క భాగం వెల 8 అణాలు. ఏజెంట్లకు కమిషన్ 25 పర్సెంటు. ఒక్కొక్క భాగం 3 కాపీలకు తక్కువ తెప్పించే వారికి కమిషన్ ఇవ్వబడదు. రిజిస్టర్డ్ గ్రంథాలయాలకు మాత్రం ఒక్కసారే అన్ని భాగాలూ తెప్పిస్తే పన్నెండున్నర పర్సెంటు కమిషన్ ఇస్తాం.

నాలుగేసి భాగాలు ఒక్కొక వాల్యూముగా చేసి అమ్మవలసిందిగా కొందరు కోరుతున్నారు. 24 భాగాలూ వెలువడిం తర్వాత ఈ ప్రయత్నం చెయ్యగలమని తెలియచేస్తున్నాం.

అభివందనాలతో,
డైరెక్టర్

వెల
50 న.పై!

ముద్రణ
సాహితీ ప్రింటర్స్
మద్రాసు-17

యమదూత చేతిలో హతమైనా డను కున్న రణధీర్ బ్రతికి ఉన్నట్టు, అతనిని మంత్రిసాధు బంధించి ఉంచి నట్టు చూచాయగా తెలిసింది. అతనిని విడిపించడంకోసం యమదూత విశ్వ ప్రయత్నాలు చెయ్యసాగాడు. కాని ఈ లోపుగానే బాబాజీ రణధీర్‌ను విడిపించి రహస్య స్థలంలో మారు వేషంలో ఉంచాడు. చివరికి యమ దూత, సమరసింహుడు పరస్పరం సహాయకులుగా ఉండడానికి నిర్ణ యించుకున్నారు. సాధు బంధించిన సమరసింహుడి భార్యను విడిపించే ప్రయత్నంలో ఉన్నాడు యమదూత. కాని ఒక విచిత్ర సంఘటన కార ణంగా యమదూతకు సమరసింహుడి మీద ఆగ్రహం కలిగింది. మళ్ళీ యమ దూత ఒంటరిగాడయ్యాడు. తర్వాత—

## 1

అర్ధరాత్రి వేళ. భవానీపురం చల్లగాలిలో మత్తుగా నిద్రపోతోంది. ఎక్కడా జనసంచారపు లక్షణాలే లేవు. చీకటి నాలుగు ప్రక్కలా దట్టంగా వ్యాపించి ఉంది. నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది.

బికారి వేషంలో ఉన్న యమదూత రాజమార్గాన తిన్నగా ముందుకు సాగిపోతున్నాడు. అతని మనస్సులో

రకరకాల ఆలోచనలు మెదలుతున్నాయి. సమరసింహుడి కోసం తానెంతో కష్టపడి పనిచేస్తున్నాడు. కాని ఏమిటి లాభం? అతను తన రహస్యాలనెన్నిటినో తెలుసుకునికూడా తనకు చెప్పకుండా ఎన్నో రహస్యాలను దాచి ఉంచుతున్నాడు. ఈ పరిస్థితిలో తానతనికెలా సాయం చెయ్యగలడు. తనను నమ్మని వ్యక్తితో తనకు పొత్తెలా కుదురుతుంది!

మంత్రిసాధుతో స్నేహంగా ఉన్నట్టు నటించి అతని ద్వారానే ఎలాగో రణధీర్ రహస్యం తెలుసుకోడానికి ప్రయత్నించవచ్చు. ఇతరుల సాయాన్ని అర్థించి ఏమాత్రం ప్రయోజనంలేదు. ఏ పని చెయ్యతలచుకున్నా తాను ఒంటరిగా చెయ్యడం మంచిది.

మంథర భవనంలోంచి తనతోపాటు బయలుదేరిన మంత్రిసాధు ఈ పాటికి ఎక్కువ దూరం వెళ్ళి ఉండడు. తిన్నగా అతను భూగృహంవైపే సాగిపోతూ ఉండి ఉంటాడు. తానిప్పుడెలాగైనా అతనిని కలుసుకోవాలి.

యమదూత రాజమార్గానికి ప్రక్కనే ఉన్న ఒక సందులో ప్రవేశించాడు. చీకట్లోనే గబగబా తన మారు వేషాన్ని విప్పాడు. మామూలుగా తయారై అదే సందులో తిన్నగా మంథర ఇంటివైపు బయలుదేరాడు.

ముఖద్వారందాటి లోపలికి ప్రవేశించి యమదూత తలుపు తట్టగానే లోపలినించి కపాలి కంఠస్వరం వినిపించింది.

"ఎవరది?" విసుగ్గా కేక పెట్టాడు కపాలి.

"తలుపుతీయ్. యమదూత," అన్నాడు యమదూత.

కాసేపట్లో కపాలి తలుపు తీశాడు.

"ఓహో, తమరా? దయచెయ్యండి. అర్ధరాత్రివేళ దయ చేశారేమిటి? ఔనులే. ఇది చోర జారులకి అనువైన సమయం కాబోలు. అందులోనూ ఇది వేశ్యాగృహం," అన్నాడు కపాలి వ్యంగ్యంగా యమదూతను చూడగానే.

యమదూత చిరునవ్వు నవ్వాడు.

"మంథర నిద్రపోతోంది కాబోలు."

"ఔను. లేపమంటే——"

మధ్యలోనే యమదూత అన్నాడు. "అంత అవసర మేమీ లేదు. మీ గుర్రపు శాలలోంచి నా కిప్పుడొక గుర్రం కావాలి. అంతే. దానిని నువ్వు నా కప్పగిస్తే సరే, లేకపోతే ఆమెను లేపాల్సి ఉంటుంది."

"ఈ మాత్రం దానికి ఆవిడగారు కావాలా? అందు లోనూ ముఖ్యంగా మీకు గుర్రానివ్వడానికి సంకోచించడ మేమిటి?" కపాలి నవ్వుతూ అన్నాడు.

"సరే. కానివ్. నేను త్వరగా వెళ్ళాలి. పనుంది," అని తొందర పెట్టాడు యమదూత.

"గుర్రపుశాలలో ప్రవేశించి మీకు కావలసిన గుర్రాన్ని మీరే ఎన్నుకోండి," అన్నాడు కపాలి.

యమదూత గుర్రపుశాలలో ప్రవేశించాడు. బలంగా ఉన్న ఒక గుర్రాన్ని బయటికి తీసుకు వచ్చాడు.

"బహుశా మళ్ళీ ఈ రాత్రే నేను వెనక్కి తిరిగివస్తాను. మీ గుర్రాన్ని మీ కప్పగిస్తాను," అంటూ యమదూత

గుర్రంమీదికి ఎగిరాడు. మరుక్షణంలో గుర్రం ముఖ ద్వారాన్ని దాటిపోయింది.

అలా కొంతదూరం ప్రయాణంచేసి నదీతీరాన్ని చేరుకున్న యమదూతకు మరికొంత దూరంలో మంత్రిసాధు నడచిపోతూ కనిపించాడు. యమదూత గుర్రం వేగాన్ని మరింత హెచ్చించాడు.

కాసేపటిలో గుర్రం సాధు దగ్గరికివెళ్ళి ఆగింది. అకస్మాత్తుగా వెనకనించి గుర్రం వేగంగా వచ్చి తన ముందు ఆగడంతో సాధు కంగారు పడ్డాడు. అతని ఆలోచనా ప్రవాహానికి అంతరాయ మేర్పడింది.

యమదూత బిగ్గరగా నవ్వాడు.

"ఏమిటి, అర్ధరాత్రివేళ ఇటు వెళ్తున్నారు?" పరిహాసంగా ప్రశ్నించాడు.

మంత్రిసాధు వెంటనే ఎలాంటి సమాధానమూ ఇవ్వలేకపోయాడు.

"పాపం మంథర ఇంట్లోంచి బయలుదేరి వస్తున్నారు కాబోలు. ఏదో చిక్కులో ఇరుక్కున్నట్టున్నారు," అన్నాడు పరిహాసంగా యమదూత.

"నీకు తెలియనిదేముంది," మంత్రి ము. భావంగా అన్నాడు.

"ఔను. అన్ని విషయాలూ నాకు తెలుసు. ఒక ముఖ్య విషయం మీకు చెప్పడానికే నేనిటు వచ్చాను," అన్నాడు యమదూత.

"కాని నీ మాటలు ఎంతవరకు నమ్మాలో నాకు తోచ డంలేదు. సమరసింహుడి విషయంలో సాధ్యమైనంతవరకు నాకు సాయం చేస్తానని చెప్పికూడా నువ్వు మొన్న మధ్య అందుకు వ్యతిరేకంగా సమరసింహుడికే సాయం చేశావు," సాధు అనుమానంగా అన్నాడు.

"అది పొరపాటున జరిగిన పని. ముఖ్యంగా ఆ రోజు రాత్రి మామీద దండెత్తింది వరో నాకు తెలియలేదు. ఎవరో శత్రువులనుకున్నాను. మీరని నాకు తెలియలేదు. తర్వాత ఎప్పుడో స్పృహ కోల్పోయిన వారిలో మీరూ ఉన్నారన్న సంగతి నాకు తెలిసింది. నేను వారించకపోతే సమరసింహుడా క్షణంలోనే మిమ్మల్ని హతమార్చేవాడు," యమదూత అన్నాడు.

ఒక్క క్షణం ఆగి సాధు అన్నాడు.

"ఈ సంగతి నిజమే కావచ్చు. సరే. నువ్వు చెప్పదలచు కున్నదేమిటో చెప్పు."

యమదూత మందహాసం చేశాడు.

"నేను చెప్పబోయే విషయం మీకు చాలా ఉపకారం చేస్తుంది. దానిని బట్టి మీరు నేను మీకు సాయంచేస్తున్నదీ, లేనిదీ గ్రహించుకో గలుగుతారు."

"అదేమిటో త్వరగా చెప్పు."

"బికారి సమరసింహుడి దగ్గర బందీగా ఉన్నాడు."

"మరి ఇప్పుడు నా దగ్గరినించి తన ఇంటికి వెళ్ళిన బికారి సమరసింహుడి చేతుల్లో ఎలా చిక్కాడు?"

"మీ దగ్గరనించి వెళ్ళిన వ్యక్తి బికారి కాదు. బికారి వేషం వేసుకున్న శత్రుగూఢచారి. అతను సాధు రూపంలో వచ్చి మిమ్మల్నందర్నీ మోసగించాడు. స్పృహ కోల్పోయి ఉన్న బికారి వేషం తాను వేసుకుని మీ వద్ద అలాగే నటించాడు. అసలు బికారిని ఆ సాధుతో పాటే వచ్చిన సమరసింహుడు తీసుకుపోయాడు."

"ఇదంతా నిజమేనా?"

"అక్షరాలా! నా అనుచరుడొకడు కళ్ళారా చూశాడీ సంగతులన్నీ. అందుకే మీకీ విషయంలో సాయం చెయ్య డానికి నేను పరుగున వచ్చాను."

"నువ్వు ఈ సందర్భంలో చేసిన మేలును నేనెన్నటికీ మరచిపోలేను. నువ్వు మరొక సాయంకూడా చెయ్యాలి," అని ఆగిపోయాడు సాధు.

"ఏమిటది?" యమదూత ప్రశ్నించాడు.

"ఏమీలేదు," పరధ్యానంగా ఏదో ఆలోచిస్తూ అన్నాడు సాధు.

సాధు ఏదో సంకోచంలో పడ్డాడని యమదూత గ్రహిం చాడు.

"ఏదో సంకోచంలో మునిగిపోయినట్టున్నారు. అది సమరసింహుడి భార్యకు సంబంధించిన రహస్యమై ఉంటుం దని నా ఉద్దేశం!" నవ్వుతూ అన్నాడు యమదూత.

మంత్రిసాధు ఆశ్చర్యంగా యమదూత వైపు తన చూపులు పోనిచ్చాడు.

"నిన్ను పరమ మిత్రుడిగా భావిస్తూ నీ కన్నీ విషయాలూ చెబుతున్నాను. ఆమె బికారి ఇంట్లో బందీగా ఉంది. బికారి వేషంలో ఉన్న వ్యక్తి ఆమెను విడిపించి తీసుకు పోతే నేను చేసిన ప్రయత్నమంతా వ్యర్థ మైపోతుంది."

"అయితే ఈ సందర్భంలో నేను చేయగల సాయ మేమిటి?" యమదూత ప్రశ్నించాడు.

"నే నిప్పుడు వేరే పనిమీద భూగృహానికి వెళ్తున్నాను. నువ్వెలాగైనా సరే బికారి ఇంటిలోనించి సమరసింహుడి భార్య విడిపించబడకుండా చూడాలి ఇలాచేస్తే తదనంతరం నువ్వు కోరిన సహాయం నేను చెయ్యగలను," సాధు అన్నాడు.

"నాకు మీ ద్వారా జరగవలసింది ఒకే ఒక పని. అది రణధీర్‌కు సంబంధించింది. రణధీర్ మీ వద్ద బందీగా ఉన్నట్టు నాకు విశ్వసనీయంగా తెలిసింది. ఏమంటారు?" అన్నాడు యమదూత వ్యంగ్యంగా.

"ఎవరో ఉబుసుపోక చెప్పిన మాటల్ని నమ్మి నువ్వు అనవసరంగా నన్ననుమానిస్తున్నావు. నామీద నీకంత మాత్రం కూడా నమ్మకం లేదన్నమాట. రణధీర్ విషయం నాకేమాత్రం తెలియదు. అతనిని బంధించి ఉంచాల్సినంత అవసరం నాకేముంది? అతను నాకు శత్రువు కాదే," అన్నాడు మంత్రి సాధు.

యమదూత మాట్లాడలేదు. మంత్రివంక చూస్తూ నెమ్మదిగా అన్నాడు.

"ఏది ఏమైనా నేను మీకు సాయం చెయ్యడానికే నిశ్చయించుకున్నాను. కాని ఒక్క విషయంలో మాత్రం మీకు వ్యతిరేకంగా ప్రవర్తించక తప్పదు."

"ఏమిటది ?"

"సమరసింహుడి భార్య విషయం. అతను నాకు చేసిన సహాయానికి ప్రతిఫలంగా నేనతనికి సాయం చేస్తానని మాట ఇచ్చాను. ముఖ్యంగా అతని భార్యను విడిపిస్తానని చెప్పాను. ఆమెను మీరపహరించినట్టు ముందుగా నాకు తెలియదు. తర్వాతగాని ఈ విషయం నాకు తెలియలేదు."

అయితే ఈ సందర్భంగా నీ సహాయం నాకు లభించదన్నమాట !"

"ఆమెను వదలివేయమనే నేను కోరుతున్నాను. నా కోరికను మన్నిస్తే నీ కెలాంటి సాయం చెయ్యడానికైనా నేను సిద్ధంగానే ఉన్నాను."

సాధు కాసేపు మాట్లాడలేదు. "ఈ సంగతి తర్వాత ఆలోచిస్తాను. ముందు నేను అత్యవసరంగా భూగృహానికి వెళ్ళి పోవాలి. అక్కడి పనులు చూసుకున్న తర్వాత మిగిలిన పనులు చూసుకోవడం. ఈ లోపల భవానీపురంలో ఏం జరిగినా నేను పట్టించుకోతలచుకోలేదు." అన్నాడు చివరికి.

"సరే. నేను వెనక్కి వెళ్తాను. భవానీపురంలో ఏం జరుగుతుందో నేను చూస్తాను," అన్నాడు యమదూత.

సాధు మౌనంగా ముందుకు సాగిపోయాడు. యమదూత తన గుర్రాన్ని వెనక్కి తిప్పాడు. కాసేపటిలో ఇద్దరూ ఒకరి కొకరు దూరమైపోయారు.

## 2

యమదూత గుర్రం భవానీపురంవైపుకు పరుగెడుతోంది. ఇప్పుడేం చెయ్యాలో అతనికేం తోచడంలేదు. ఒక ప్రక్క సమరసింహుడికి సాయం చెయ్యకూడదని తాను నిర్ణయించుకున్నాడు. కాని అలా చేసినందువల్ల తనకు ప్రయోజనం మాత్రమేమిటి ?

మంత్రిసాధు తనను నమ్మి తనకే రహస్యమైనా చెబుతాడనే మాట ఒట్టిది. అతని దగ్గర రణధీర్ బందీగా ఉన్నాడో లేదో తెలుసుకోవడం సులభసాధ్యంకాదు. భూగృహంలో ఎక్కడా రణధీర్ లేడని సమరసింహుడు చెప్పాడు. మరి రణధీర్ సాధు చేతిలో బందీగా ఉన్నమాట నిజమైతే అతనిని మంత్రి ఎక్కడ బంధించినట్టు !

యమదూతకేమీ పాలుపోవడంలేదు. తనిప్పుడు భవానీపురం వెళ్ళి ఏం చెయ్యాలి. మంథరద్వారా ఏమైనా కొన్ని రహస్య విషయాలు తెలుస్తాయేమో ! సాధు ఆమెతో తప్పకుండా కొన్ని విషయాలు చెప్పి ఉంటాడు.

నది నీటిమీదినించి చల్లని గాలి యమదూత మీదికి వీస్తోంది. ఆ గాలిలో అతని మనస్సు ఇతరచోట్ల విహరిస్తోంది. సమరసింహుడు రహస్యంగా మంతనాలు జరుపుతున్న అతని మిత్రుడు ఎవరో తాను తెలుసుకతీరాలి. అత

నెవరో తెలుసుకోగలిగితే తాను తిరిగి సమరసింహుడితో పొత్తు కలపవచ్చు.

ఆ మిత్రుడు ఎవరై ఉంటాడు? అతను తన పేరు, ఊరు నాకు తెలియచేయడానికి ఎందుకు సందేహిస్తున్నాడు? సమరసింహుడు. అతను రహస్యంగా తనకు తెలియనివ్వకుండా మాట్లాడుకుంటున్న విషయాలేమిటి?

ముందు తాను చేయవలసిన పని లివే. ఆ వ్యక్తి ఎవరో తెలుసుకుంటే తర్వాత తన కర్తవ్యమేమిటో దానంతటదే వ్యక్తమౌతుంది.

యమదూత ఆలోచనలు దూరంగా పరుగిడుతున్న కొద్దీ గుర్రం వేగం తగ్గిపోసాగింది. ఆ చిమ్మ చీకటిలో గుర్రం నదీతీరాన నెమ్మదిగా ప్రయాణం చేస్తోంది.

అకస్మాత్తుగా యమదూత చూపులు ప్రక్కకు తిరిగాయి. దట్టంగా పెరిగిన చెట్ల సందుగా రెండు గుర్రాలు నదీతీరానికి వస్తున్నాయి. యమదూత తన గుర్రాన్ని ఆపి పరీక్షగా ఆ ప్రక్కకు చూశాడు. కాని గుర్రాలెవరివో అతనికి తెలియలేదు.

యమదూత తన గుర్రాన్ని అక్కడే నిలిపి ఉంచాడు. ముందుకు పోనివ్వలేదు. మరి కాసేపటికి ఆ రెండు గుర్రాలూ నదీతీరాన్ని చేరాయి. యమదూత మళ్ళీ ఆ గుర్రాలమీదికి తన తీక్షణమైన చూపులు పోనిచ్చాడు.

ఆ ఇద్దరిలో ఒందు వ్యక్తి సమరసింహుడు. రెండవ వ్యక్తి అతని మిత్రుడు. ఆ ఇద్దరూ గుర్రాలమీద ఇటెక్కడికి

బయలుదేరారో యమదూతకు ఎంత ఆలోచించినా తెలియ లేదు.

ఎదురుగా యమదూతను గుర్రంమీద చూడగానే సమరసింహుడు ఆశ్చర్యంగా తన గుర్రాన్ని ఆపాడు. వెనుక గుర్రంకూడా ముందు గుర్రంతోపాటు ఆగిపోయింది.

"ఇక్కడ ప్రత్యక్షమయ్యావేమిటి? ఎక్కడినించి వస్తున్నావ్?" ఆశ్చర్యం ప్రకటిస్తూ అడిగాడు సమరసింహుడు.

"గుర్రాలు దిగండి. జరిగిన విషయం పూర్తిగా వినండి," అన్నాడు యమదూత గుర్రంమీదినించి దిగుతూ.

సమరసింహుడు, అతని మిత్రుడూ కూడా గుర్రాలమీది నించి దిగారు. ముగ్గురూ ఆ నదీతీరాన ఒక చెట్టు ప్రక్కగా మంద మందంగా సాగిపోతున్న నదీ ప్రవాహంవంక చూస్తూ కూర్చున్నారు.

"చెప్పకుండా అక్కడినించి వెళ్ళిపోయావే? నీ కోసం నేను ఆ చుట్టుప్రక్కలంతా వెదికాను. ఎక్కడా కనిపించక పోవడంతో ఏం జరిగిందోనని కంగారుపడ్డాను. చివరికి నేను, నా మిత్రుడు నీ కోసం వెదకుతూ బయలుదేరాం. ఎక్కడా నీ జాడలేదు. ఆ తర్వాత ఇటు ఒక పనిమీద బయలుదేరాం," అన్నాడు సమరసింహుడు.

"ఆ పనేమిటో నాకు చెప్పకూడదా?" ఆతురతగా అడిగాడు యమదూత.

"నువ్వక్కడినించి చెప్పకుండా వెళ్ళడానికి కారణ మేమిటో ముందు చెప్పు. ఆ తర్వాత నేను ఏ పనిమీద బయలుదేరిందీ చెబుతాను," అన్నాడు సమరసింహుడు.

యమదూత కాసేపాలోచించి నెమ్మదిగా చెప్ప నారంభించాడు.

"నేను చెట్టుదగ్గర నిలబడ్డాను. మీరు లోపలికి వెళ్ళి మీ మిత్రుడితో ఏవో విషయాలు మాట్లాడుతున్నారు. అకస్మాత్తుగా నా చూపులు ముఖద్వారం వైపు తిరిగాయి. ముఖద్వారం బయటినించి ఎవరో నన్ను బయటికి రమ్మని సంజ్ఞ చేశారు. ఏమిటో చూసివద్దామని నేను బయటికి వెళ్ళాను. ఆ వ్యక్తి నా వంక ఓసారి ఎగాదిగా చూశాడు. అయితే అతనెవరో మాత్రం నాకు తెలియదు. ఎక్కడా చూసిన జ్ఞాపకంకూడా లేదు. అతను నా చెవిలో మీరు యమదూత కాదూ అని అడిగాడు. నేను ఆశ్చర్యంగా ఔనని సమాధానమిచ్చాను. ఒక ముఖ్య విషయం చెబుతాను. నాతో రమ్మన్నాడతను. ఎక్కడికని అడిగాను నేను. రహస్యంగా ఈ విషయాలు మాట్లాడాలి. ఇవి మీకు చాలా ఉపయోగకరమైన విషయాలు. ఊరిబయట నదీతీరాన మాట్లాడుకుందాం అన్నాడతను. అంతదూరం నడచి వెళ్ళడమెలా, ఇక్కడ నా మిత్రులు నాకోసం ఎదురు చూస్తూంటారు అన్నాను.

"నేను చెప్పవలసింది చెప్పాను. ఆపైన మీ ఇష్టం. మీరు వస్తే విషయాలన్నీ చెబుతాను. ఇది ముఖ్యంగా

రణధీర్ విషయం అన్నాడతను. అతను రణధీర్ పేరెత్తగానే నే నారాటపడ్డాను. అతనితోపాటు బయలుదేరాను.

"దారిలో మీరు మీ మారువేషాన్ని మార్చుకుంటే బాగుంటుంది అన్నాడతను. నేనలాగే చేశాను. కొద్ది దూరం వెళ్ళగానే అక్కడ రెండు గుర్రాలు నిలబడి ఉండడం నేను చూశాను. వాటిని సమీపించగానే ఎక్కమన్నాడతను. తీరా ఇంత దూరం వచ్చిం తర్వాత సందేహించడందేనికని నేను గుర్రమెక్కాను. అతను కూడా గుర్రా న్నారోహించాడు.

"ఇద్దరం ఊరుదాటి ఇక్కడికి వచ్చి కూర్చున్నాం. రణధీర్ మంత్రిసాధు దగ్గరే బందీగా ఉన్నాడనీ, మంత్రికొక వస్తువు చూపిస్తే అతనందుకంగీకరిస్తాడనీ అతను చెప్పాడు. ఆ వస్తువు ఏమిటని అడిగాను. ఒక చిన్న పెట్టె అతను నా కిచ్చాడు. దానిలో ఏముందో నన్ను చూడ వద్దన్నాడు. అతని పేరు, వివరాలు అడిగాను. అతను చెప్పలేదు.

"తర్వాత ఆ వ్యక్తి తిన్నగా గుర్రంమీద ముందుకు సాగిపోయాడు. నన్ని గుర్రంమీద భవానీపురం వెళ్లమని చెప్పి గుర్రాన్ని కపాలి అనే ఒక వ్యక్తికి అప్పగించమన్నాడు. నేను బయలుదేరబోతుండగా మీరు కనిపించారు."

సమరసింహుడు, అతని మిత్రుడు యమదూత చెప్పిందంతా ఆశ్చర్యంగా విన్నారు.

"ఆ చిన్న పెట్టె ఎక్కడుంది?" సమరసింహుడు అడిగాడు చివరికి.

యమదూత తన దుస్తుల్లోంచి చిన్న పెట్టె నొకదానిని బయటికి లాగాడు. దానిని సమరసింహుడిచేతి కందించాడు. పైకి చూస్తే ఆ పెట్టెలో ఏమీ విశేషమున్నట్టు కనిపించడం లేదు.

సమరసింహుడు పెట్టెమూత తెరచి చూడడానికి ప్రయత్నించాడు. కాని అది గట్టిగా బిగించబడి ఉంది. అంత సులభంగా అది రాలేదు. సమరసింహుడు తన బలాన్నంతా ఉపయోగించి ఆ పెట్టెను తెరిచాడు. అకస్మాత్తుగా దానిలోంచి గుప్పున ఏదో పిండి పైకి లేచింది. అది సమరసింహుడి ముఖంమీద, అతని ప్రక్కన ఉన్న మిత్రుడి ముఖం మీద పడింది.

ఆ పెట్టెలోంచి వస్తున్న సౌరభాన్ని గట్టిగా ఆఘ్రాణించారు సమరసింహుడూ, అతని మిత్రుడూను. యమదూత మాత్రం వెంటనే లేచి రెండడుగులు వెనక్కి వేశాడు.

మరి కాసేపటికి సమరసింహుడు, అతని మిత్రుడు స్పృహాకోల్పోయి నేలమీద కూలిపోయారు. యమదూత కొంచెం దూరాన్నించే వాళ్ళ వంక చూస్తూ విజయ సూచకంగా మందహాసం చేశాడు.

కొద్ది నిమిషాలు గడిచాయి. యమదూత నెమ్మదిగా వాళ్ళను సమీపించి పెట్టెమూత తిరిగి బిగించాడు. వాళ్ళ దుస్తుల్లో ఏమైనా వస్తువులు దొరుకుతాయేమోనని పరీక్షించి చూశాడు. కాని ఏమీ లభించలేదు.

సమరసింహుడి మిత్రుని ముఖం వంక పరిశీలించి చూశాడు యమదూత. కాని ఆ చీకటిలో అతని కంటికి వివరంగా ఏమీ కనిపించలేదు. వెంటనే కొవ్వొత్తి తీసి వెలిగించాడు. ఆ కాంతిలో పరిశీలించి చూసినా యమదూత కా వ్యక్తి ఎవరో తెలియలేదు. ఎవరైనా మారు వేషంలో ఉన్నారని అతనికి అనుమానం కలిగింది. వెంటనే అతని చూపులు నది నీటిమీదికి తిరిగాయి.

మరుక్షణంలో యమదూత నదిలోంచి దోసిలిలో నీళ్ళు తెచ్చాడు. ఆ వ్యక్తి ముఖం నీళ్ళతో కడిగి శుభ్రంచేశాడు. ఆ ముఖంలోని మార్పులు చూస్తున్న కొద్దీ యమదూత ముఖంలో మార్పులు రాసాగినాయి.

చివరికి యమదూత ఆ వ్యక్తి వంక అంతులేని ఆశ్చర్యానందాలతో చూస్తూ నిలబడిపోయాడు. ఇలాంటి విచిత్ర సంఘటనను అతను జీవితంలో ఎన్నడూ ఎదుర్కోలేదు. అప్రయత్నంగా అతని నోటినుండి 'రణధీర్' అన్నమాట వెలువడి గాలిలో కలిసిపోయింది. శిలా స్తంభంలా నిలబడి పోయాడక్కడే యమదూత.

గంభీరమైన ఆ వాతావరణాన్ని చీలుస్తూ ప్రక్కనున్న అడవిలోంచి ఏవో అరపులు వినిపించాయి. గట్టిగా వీచిన ఒక గాలి తూపుకు యమదూత వెలిగించిన క్రొవ్వొత్తి ఆరిపోయింది. తిరిగి గాఢాంధకారం అందరినీ చుట్టుముట్టింది.

# 3

మంత్రిసాధు ఆలోచనలతో సతమతమౌతూ చివరికి భూగృహం చేరుకున్నాడు. అయినా అతని మనస్సు కుదుట పడలేదు. ఆ రాత్రి ఎంతసేపు ఆలోచిస్తూ కూర్చున్నా ఏమీ ప్రయోజనం లేకపోయింది. తన గదిలోకి ప్రవేశించకముందే మహారాజుగారు మీ కోసం చాలాసార్లు కబురు పంపారని భటుడు చెప్పాడు. అంతటితో అతని కంగారు మరింత ఎక్కువైంది.

రాత్రి సాధుకు నిద్రపట్టలేదు. మహారాజుగారితో రేపు ఏమని చెప్పుకోవాలా అని అతను ఆలోచించ సాగాడు. చివరి కతనికొక ఉపాయం తట్టింది. నెమ్మదిగా లేచి గది తలుపులు రెండూ లోపలినించి బిగించాడు.

గదిలో ఒక మూలగా గోడకు తగిలించబడి ఉన్న చిన్న కత్తిని తీసుకుని భుజంమీద, ఇంకా అక్కడక్కడా గాయాలు చేసుకున్నాడు. ఒంటిమీది దుస్తులు ఆ రక్తంలో తడిసేలా ఒత్తుకున్నాడు. ఓసారి తన ఉపాయానికి తనలో తాను పొంగిపోయాడు.

క్రమంగా తెల్లవారింది. రాత్రంతా నిద్రలేకపోవడంచేత మంత్రి కళ్లు ఎరుపెక్కాయి. ఒంటిమీది గాయాలతోను, రక్తంతోను, రక్తంతో తడిసిన దుస్తులతోను కొంచెం భయంకరంగా ఉన్నాడు.

కాలకృత్యాల అనంతరం సాధు మహారాజుగారి దగ్గరికి బయలుదేరాడు. ఆయన తన గదిలో కూర్చుని యువరాజు

రఘువీర్‌తో ఏవో విషయాలు మాట్లాడుతున్నాడు. ఇంతలో మంత్రి సాధు వచ్చినట్టు భటుడు వచ్చి తెలియచేశాడు.

"వెంటనే లోపలికి పంపించు," అన్నాడు మహారాజు.

మంత్రిని చూడగానే మహారాజుకు ఆశ్చర్యం, విచారం కలిగాయి. అతనివంక తదేకంగా చూస్తూ ఆయన అన్నాడు.

"ఏమిటిది? ఈ మధ్య మన రాజ్యంలో ఏం ఘోరాలు జరుగుతున్నాయో నా కర్థం కాకుండా ఉంది. ఇప్పుడేం జరిగింది?"

మంత్రిసాధు దీనంగా సమాధాన మిచ్చాడు.

"నే నిదివరకే ఓసారి ఇటువంటి విషయం మీకు విన్నవించుకున్నాను. ఇదంతా సమరసింహుడిగారి చలవ, రాచకార్యం మీద నిన్న సాయంకాలం భవానీపురం వెళ్తుండగా అడవిలో కొందరు భటులు వెనకనించి మా మీద పడ్డారు. అప్పుడు నాతోపాటు బికారి కూడా ఉన్నాడు. ఎంత బలవంతులమైనా చాల మంది భటులను ఎదుర్కోవడం దుస్సాధ్యమైన పని అయింది. చివరికి మేం బంధింపబడ్డాం.

"మాకు స్పృహలేకుండా చేసి చివరికా భటులు మమ్మల్ని సమరసింహుడి దగ్గరకే తీసుకుపోయారు. అతను మళ్ళీ నా దగ్గర తన కోరికకు సంబంధించిన ప్రస్తావన తెచ్చాడు. ప్రాణంపోయినా నే నందు కంగీకరించనన్నాను. ఫలితంగా నేనీ గాయాల బాధ ననుభవించాల్సి వచ్చింది. బికారిని కూడా ఇలాగే నిర్బంధించి ఉంటారు. అతని జాడ ఇంకా నాకు తెలియలేదు."

"సమరసింహుడు మరీ ఇంత నీచానికి పాల్పడు తున్నాడా ?" మహారాజు కోపంగా అన్నాడు.

"ఔను. ఇంత జరుగుతున్నా మీరతనిమీద మమకారం చూపుతూనే ఉన్నారు. అతనిని గురించి ఏమాత్రం పట్టించు కోవడం లేదు," సాధు బాధగా అన్నాడు.

"ఇక ఊరుకుని ప్రయోజనంలేదు. ఆ సంగతేదో నేను చూస్తాను. సమరసింహుడి స్థావరం ఎక్కడో నువ్వేమైనా తెలుసుకోగలిగావా ?"

"అదే నాకు తెలియలేదు. ఎంత ప్రయత్నించినా అతనే ప్రాంతంలో ఉంటున్నదీ నా కవగాహన కావడంలేదు."

"నువ్వుకూడా ఈ ప్రయత్నంలోనే ఉండు. సమర సింహుడి జాడ నువ్వు తెలుసుకోగలిగితే నేను తరువాత ఏం చెయ్యాలో చూస్తాను."

మంత్రిసాధు మాట్లాడలేదు. మౌనంగా అటూ ఇటూ తన చూపులు పోనివ్వసాగాడు. చివరి కతని చూపులు రఘువీర్ మీద నిలిచాయి.

రఘువీర్ కి మంత్రిసాధు చెబుతున్న విషయాలు వింటూంటే ఆశ్చర్యం కలగసాగింది. భూగృహాధిపతి సమర సింహుడు చాలా మంచివాడని యువరాజుకు తెలుసు. అలాంటి నీతిపరుడిమీద ఇతడు నేరారోపణ చేస్తున్నాడు. ఒకసారి చెబితే ఏదోలే అని ఊరుకున్నాడు రఘువీర్. కాని మంత్రిసాధు మళ్ళీ మళ్ళీ సమరసింహుడిమీద లేనిపోని విషయాలు కల్పించి చెప్పడం అతనికి నచ్చలేదు. అతను

చెబుతున్నది ఎంతవరకు నిజమో తెలుసుకు తీరాలనిపించింది రఘువీర్‌కు.

తప్పకుండా సాధు తమకు తెలియకుండా ఏదో గూడు పుఠాణీ చేస్తున్నాడని రఘువీర్ భావించినా అతని మీద కొంత గౌరవభావం రఘువీర్‌కు కూడా లేకపోలేదు. ముఖ్యంగా తన తండ్రి సాధును అంతగా గౌరవిస్తున్నప్పుడు తాను కాదనడం ఎలా ?

"సమరసింహుడి విషయమేదో నేను కూడా చూస్తాను," అన్నాడు రఘువీర్, మహారాజుతో. మహారాజుమాట్లాడలేదు.

తర్వాత కాసేపటికి మహారాజు గదిలోంచి అంతఃపురానికి దారి తీశాడు. మంత్రి తన గదివైపు సాగిపోయాడు. రఘువీర్ అక్కడినించి తన గదిలోకి వెళ్ళి ఆలోచనల్లో మునిగిపోయాడు.

భోజనానంతరం రఘువీర్ ఒక గుర్రాన్ని తనకోసం సిద్ధం చెయ్యమని భటుడి కాజ్ఞాపించాడు. తర్వాత తాను రాజదుస్తులు ధరించి బయటికి నడిచాడు. అక్కడ తన కోసం సిద్ధంగా ఉంచబడిన గుర్రంమీదికెక్కి బాబాజీ భవనంవైపు ప్రయాణం సాగించాడు.

రఘువీర్ వెళ్ళేసరికి బాబాజీ ఒంటరిగా తన గదిలో కూర్చుని ఉన్నాడు. యువరాజు రఘువీర్ తన కోసం వచ్చాడని తెలియగానే అతనికి ఎదురు వెళ్ళి సాదరంగా లోపలికి తీసుకువచ్చాడు.

రఘువీర్ ఉచితాసనంమీద కూర్చోగానే "ఏమిటిటు దయచేశారు ?" అని ప్రశ్నించాడు బాబాజీ.

"ఒక ముఖ్య విషయంలో మీ సలహా పొందడానికి వచ్చాను. రాజ్యానికి సంబంధించిన అతి ముఖ్యమైన సమస్యలలో మీరు మాకు సలహాలివ్వడం మామూలేగా," అన్నాడు రఘువీర్.

బాబాజీ మందహాసం చేశాడు. "మీకు నేను సహాయం చేస్తున్నానని మీరు భావిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇంతకూ మీరేం పనిమీద వచ్చిందీ తెలియనేలేదు," అన్నాడు.

రఘువీర్ కొంచెం ముందుకు వంగాడు. నెమ్మదిగా చెప్పనారంభించాడు.

"రాజ్యంలో విషమ పరిస్థితు లేర్పడినాయనే చెప్పవచ్చు. నాన్నగారు మంత్రిని పిచ్చిగా నమ్మి అతని మీద కార్యాభారమంతా వేస్తున్నారు. అందువల్ల ఖైదు గదులు దేశద్రోహులకి మారుగా దేశభక్తులతో నిండిపోతున్నాయేమోనని నా అనుమానం. ఇంతే కాకుండా అతనేదో గూడుపుఠాణీ చేస్తున్నాడని కూడా నాకు అనుమానంగా ఉంది."

"అలా అనుకోవడం కంటే అతనేం చేస్తున్నదీ కొంచెం పరిశీలించి చూస్తుంటే ఏ సంగతీ తెలిసిపోతుందిగా," అన్నాడు బాబాజీ మధ్యలో.

"అలా నిర్ణయించుకునే నేనిక్కడికి బయలుదేరివచ్చాను. ఈ సందర్భంలో మీ ఉద్దేశం తెలుసుకోవడమే నా కోరిక. పైగా ఈ మధ్య మంత్రి నాన్నగారి దగ్గర సమరసింహుడి మీద లేనిపోని నిందలు వేస్తున్నాడు. అతను రాజ్యం హరించే ప్రయత్నంలో ఉన్నాడని మంత్రి ఆరోపణ. ఈ ఆరోప

ఠాలను మహారాజుగారు నమ్ముతున్నారు. చివరికిది ఎలా పరిణమిస్తుందో తెలియకుండా ఉంది," రఘువీర్ అన్నాడు.

"మహారాజుగారు సమరసింహుడిని అనుమానిస్తే అనుమానించవచ్చు. కాని మీకుకూడా అతనిమీద అనుమానం కలగలేదుకదా ?" అన్నాడు వ్యంగ్యంగా బాబాజీ.

రఘువీర్ చిరునవ్వు నవ్వాడు. "ఇంకా అలా జరగలేదు."

"జరగనివ్వకండి. సమరసింహుడి విషయంలో ఎలాంటి సంశయమూ సందేహమూ మీకక్కరలేదు. అతను మనసారా మీ క్షేమంకోరే వ్యక్తి. అతని విషయంలో నేను హామీ ఇస్తాను. ఇక మంత్రి సాధు విషయమంటారా, అది నేను చెప్పలేను. అతనీ మధ్య పెడత్రోవలు పట్టి తిరుగుతున్నట్టుగా నేనూ భావిస్తున్నాను," బాబాజీ అన్నాడు.

"ఇదికాక ఈమధ్య సమరసింహుడిభార్య కనిపించకుండా పోయిందని తెలిసింది. ఇవన్నీ ఎలా జరుగుతున్నాయో నా కర్థంకావడంలేదు. సమరసింహుడు కనిపించకుండా దాక్కోవాల్సిన అవసరమేమిటో నాకు తెలియటంలేదు," అన్నాడు రఘువీర్.

బాబాజీ ఒక్క నిమిషం మౌనం వహించి తర్వాత అన్నాడు.

"సమరసింహుడి భార్యను మంత్రిసాధు రహస్యంగా మోసగించి తీసుకుపోయి బంధించినట్టు తెలుస్తోంది. ఇక సమరసింహుడు మహారాజుగారికికనిపించకుండా రహస్యంగా ఉండడంలో ఉద్దేశమేమిటో నాకు సరిగా తెలియదు."

"అతనలా కనిపించకుండా ఉండడంవల్లనే మహారాజుగా రతనిని పూర్తిగా అనుమానించవలసి వస్తోంది," రఘువీర్ అన్నాడు.

"సాధు చేతిలో మహారాజుగారు కీలుబొమ్మలా వ్యవహరిస్తున్నారని సమరసింహుడి బాధ. ఆయన సాధు చెప్పిందే నిజమని నమ్ముతారు తప్ప ఇతరులు చెప్పిన విషయాలమీద ఏమాత్రం నమ్మక ముంచరు. ఆయనకు సమరసింహుడిమీద కూడా అభిమానమున్నా సాధుమీద ఉన్నంతలేదు. ఇకపోతే మీరనుకున్నట్టు సాధు రాజ్యాన్ని వశపరచుకోవాలని సాధుపురాణీ జరుపుతున్నట్టుగా సమరసింహుడి భావన. ఈ సందర్భంలో మంత్రికి అతనితో సమాన స్థాయిలో ఉన్న సమరసింహుడు అడ్డు. అందుచేత సమరసింహుడు తన మార్గానికి అడ్డు రాకుండా చేసుకోవాలని మంత్రి చాలా ప్రయత్నాలు చేశాడు. ఒకటి రెండుసార్లు మంత్రి చేతి నుండి సమరసింహుడిని నేనే కాపాడానుకూడా. తాను ఎంత మొత్తుకున్నా, మంత్రి విషయంలో జాగ్రత్తగా ఉండమని మహారాజుగారిని ఎన్నిసార్లు కోరినా ఆయన తన మాటలను పెడచెవిని పెడుతున్నారని బాధపడి చివరికి సమరసింహుడాయనకు కనిపించకుండా ఉండడమే మంచిదని నిర్ణయించుకున్నాడు." బాబాజీ వివరించి చెప్పాడన్ని విషయాలూ.

రఘువీర్ కుతూహలం కొద్దీ బాబాజీ చెప్పిన విషయాలన్నీ విన్నాడు.

"ఈ సందర్భంలో నేను కూడా కొంత ప్రయత్నించి యదార్థ విషయాలు తెలుసుకోవడం మంచిదని నిశ్చయించుకున్నాను. అందుకే పని కట్టుకు బయలుదేరాను. సమరసింహుడు నా కెక్కడ కనిపిస్తాడో చెప్పగలరా ?"

"చెప్పలేను. అత నే క్షణంలో ఎక్కడ ఉండేదీ ఎవరూ ఊహించలేరు. ఇప్పుడతను తన భార్యను సాధు చేతిలోనుండి విడిపించే ప్రయత్నంలో ఉన్నాడని నాకు తెలిసింది. ఆ పని నెరవేరితే ఇక్కడకు రావచ్చు," బాబాజీ అన్నాడు.

"సరే, వస్తా. నా ప్రయత్నంలో నే నుంటా," అంటూ రఘువీర్ లేచి బయటికి నడిచాడు. బాబాజీ కూడా లేచి అతనిని కొంతదూరం సాగనంపి తర్వాత వెనక్కి తిరిగి తన గదిలోకి వెళ్ళిపోయాడు. రఘువీర్ తన గుర్రంమీద ముందుకు సాగాడు.

## 4

రణధీర్‌ను తన కెదురుగా ప్రాణాలతో చూడగానే యమదూత దిగ్భ్రాంతి చెందాడు. తాను ఎవరిని విడిపించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడో ఆ వ్యక్తి స్వేచ్ఛగానే ఉన్నాడు. అతను ఇంతకుముందు ఎక్కడ బందీగా ఉన్నాడో, అతని నెవరు విడిపించారో తెలియదు. కొద్ది రోజులుగా సమరసింహుడితో పాటు మారువేషంలో కనిపిస్తున్నాడు.

రణధీర్ బ్రతికి ఉన్నాడన్న విషయం ఖాయంగా తెలిసి నప్పుడు అతని నెవరు బంధించింది, ఎవరు విడిపించింది తెలుసుకోవడం అంత కష్టంకాదు యమదూతకు. ఇప్పుడు తానేం చెయ్యాలా అని యమదూత ఆలోచించసాగాడు.

రణధీర్‌కు మళ్ళీ మామూలుగా మారువేషంవేసి తన కతని విషయం ఏమీ తెలియనట్టు ప్రవర్తించడంవల్ల ప్రయోజనం ఉంటుందనుకున్నాడు యమదూత. గబగబా రణధీర్ ముఖంమీది నీళ్ళు తుడిచివేసి వెనుకటిలాగే అతని ముఖం మీద రంగు వేశాడు. తర్వాత తాను వెనక్కి వెళ్ళి సమర సింహుడి ప్రక్కనే తానుకూడా స్పృహ కోల్పోయి ఉన్నట్టు నటిస్తూ పడుకున్నాడు.

అలా చాలసేపు గడచిపోయింది. తర్వాత సమరసింహుడికి స్పృహ వచ్చింది. మరి కాసేపటికి మారువేషంలో ఉన్న రణధీర్‌కు కూడా మెలకువవచ్చినట్టయింది. ఆ ఇద్దరూ తమ ప్రక్కనే పడి ఉన్న యమదూత వంక చూశారు. అతను కూడా స్పృహతప్పిపడి ఉన్నాడనే వాళ్ళు భావించారు.

మరికొంతసేపటికి యమదూత కదిలాడు. తర్వాత లేచి కూర్చున్నాడు.

"ఇంత ఘోరం జరుగుతుందని నేననుకోలేదు. అతను శత్రువుల గూఢచారి అయి ఉండాలి. నన్ను మోసగించడాని కాపెట్టె ఇచ్చాడు. ఆ వ్యక్తిని నమ్మడంవల్ల ముగ్గురం మోసపోయాం. స్పృహలేని స్థితిలో మనల్ని శత్రువు

లేవరూ చూడనందుకు ఆనందించాలి," అన్నాడు యమదూత.

సమరసింహుడి చూపులు అటూ ఇటూ పరుగులెత్తాయి.

"ఆ పెట్టె ఎక్కడ?" అని ప్రశ్నించాడు చివరికి.

యమదూత వెంటనే సమాధానమిచ్చాడు.

"మీరు పెట్టె బలవంతంగా తెరవగానే గాలిపాటున దాని ప్రభావం నీ తర్వాత ఆయనమీద పడింది. మీరిద్దరూ స్పృహ కోల్పోగానే నా కనుమానం కలిగింది. గాలికి ఎగువన ఉండడంవల్ల అప్పటికింకా మత్తు నన్ను పూర్తిగా ఆవరించలేదు. నేను వెంటనే ఆ పెట్టెమూత బిగించి దాచేశాను. లేకపోతే మనకింత త్వరలో స్పృహ వచ్చేదికాదు."

సమరసింహుడు మాట్లాడలేదు.

ఒక్క క్షణం ఆగి యమదూత ప్రశ్నించాడు.

"మీరిటు ఎక్కడికి బయలుదేరారో చెప్పనేలేదు"

"పెద్ద పనేమీలేదు. సాధు భూగృహానికి బయలుదేరాడని నువ్వు చెప్పావు కదూ! ఎంతసేపటికీ నువ్వు కనిపించకపోతే ఏదో పనిమీద వెళ్ళి ఉంటావనుకుని మేం సాధును వెంటాడడానికి బయలుదేరాం." అన్నాడు సమరసింహుడు.

"ఇప్పుడింకా వెంటాడికూడా ప్రయోజనంలేదు. సాధు భూగృహాన్ని ఎప్పుడో చేరుకుని ఉంటాడు. ఇప్పుడు దాదాపు తెల్లవార వస్తోంది," అన్నాడు యమదూత.

"మరి ఇప్పుడు మనం చెయ్యవలసిందేమిటి ?" మారు వేషంలోని రణధీర్ అన్నాడు.

యమదూత సమరసింహుడి వంక చూస్తూ అన్నాడు.

"ముందు బికారి ఇంటికి వెళ్లి ఆమెను విడిపించాలి. ఇంకా సమయం మించిపోలేదు."

"మరి నువ్వు వేషం మార్చుకోవాలిగా," సమరసింహు డన్నాడు.

"నేను బికారిలా క్షణంలో తయారౌతాను. మీరు సాధులా వేషం వేసుకోండి. మీ మిత్రుడిని ఇంటికి వెళ్ల మనండి. ఆమెను విడిపించడానికి మన మిద్దరం చాలు," అన్నాడు యమదూత.

అలాగే చేద్దామని నిశ్చయించుకున్నారు ముగ్గురూ. యమదూత తన క్రొవ్వొత్తిని మళ్లీ వెలిగించాడు. ఆ కాంతిలో యమదూత, సమరసింహుడు వేషాలు మార్చుకుని బికారి, సాధులా తయారయ్యారు.

మరి కాసేపట్లో ముగ్గురూ తమ తమ గుర్రాలమీద భవానీ పురానికి బయలుదేరారు. రణధీర్ తన స్థావరానికి వెళ్ళి పోయాడు. యమదూత, సమరసింహుడు మరో దారిన ముందుకుసాగారు.

"అతని ఇంటికి ఇంకా ఎంత దూరం వెళ్లాలి ?" సమర సింహుడడిగాడు.

"బికారి ఇల్లు భవానీపురంలోలేదు. ఈ ఊరు దాటిం తర్వాత కొద్ది దూరంలో ఒక చిన్న ఊరు ఉంది. దాని

లోని ముఖ్య భవనం బికారిది," అని సమాధానమిచ్చాడు యమదూత.

గుర్రాలమీద వేగంగానే ప్రయాణంచేసి చివరికా ఇద్దరూ ఆ ఊరు చేరారు. ఊరు చివర ఉన్న పెద్ద భవనం బికారిది. ముందు పెద్ద ద్వారం. చుట్టూ ఎత్తయిన ప్రహరీ. సామాన్య వ్యక్తులు లోనికి ప్రవేశించడం సులభసాధ్యంకాదు.

బికారి, సాధు వేషాలలో ఉన్న యమదూత, సమర సింహుడు గుర్రాలను దిగి ముఖద్వారం దగ్గరికి వెళ్ళారు. అక్కడ కాపలా ఉన్న భటుడు వాళ్ళను అడ్డగించలేదు. బికారి, సాధు అనుకుని స్వేచ్ఛగా లోపలికి పోనిచ్చాడు.

బికారి వేషంలో ఉన్న యమదూతను చూడగానే బయట నిద్రపోతూ అప్పుడే మేల్కొన్న ఒక దాసి ఇంటిలోకి పరుగెత్తింది. కాసేపటిలో ఇంటిలో దీపాలు వెలిగాయి. ఒకస్త్రీ యమదూతకు ఎదురు వచ్చింది.

"మీ కోసం రాత్రంతా చూశాం. రాలేదు. ఈ వేళప్పుడు వచ్చారేమిటి ?" అని అడిగిందా యువతి బికారి వేషంలో ఉన్న యమదూతని.

యమదూత సాధు వేషంలో ఉన్న సమరసింహుడి వంక చూస్తూ అన్నాడు.

"ఏదో అత్యవసరమైన పని ఉండి ఆగిపోయాను. సమర సింహుడికి తన భార్య ఇక్కడ బంధింపబడి ఉన్నట్టు తెలి సింది. అతను తెల్లవారేసరికి తన అనుచరులతో ఇక్కడికి వచ్చి పడవచ్చు. అందుచేత ఆమెను ముందుగానే మరొక

సురక్షిత స్థానానికి చేరవెయ్యాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చాం," అన్నాడు యమదూత.

ఆ స్త్రీ మాట్లాడలేదు. మౌనంగా నిలబడింది.

"సమరసింహుడి భార్యను స్పృహలేని స్థితిలో ఇక్కడికి తీసుకురా. మేమామెను మరొక చోటికి తీసుకుపోతాం," అన్నాడు యమదూత.

ఆ స్త్రీ అక్కడినించి కదలి మరొక గదిలోకి వెళ్ళిపోయింది. యమదూత సమరసింహుడివంక చూసి చిరునవ్వు నవ్వాడు.

కొద్ది నిమిషాలు గడిచింది. సమరసింహుడి భార్యను ఒక దాసీ భుజాన వేసుకుని రాగా ఆ స్త్రీ గదిలో అడుగు పెట్టింది. కొద్ది రోజుల్లోనే బాగా నీరసించిపోయిన తన భార్యను చూడగానే సమరసింహుడికి బాధ కలిగింది. అయినా తన మనస్సులోని భావాలను బలవంతాన అణచుకున్నాడు. ఆ దాసి దగ్గరనుండి ఆమెను తీసుకుని తన భుజాన వేసుకున్నాడు.

భవనంలోంచి బయటపడి యమదూత, సమరసింహుడు ఆమెతోసహా గుర్రాలమీద భవానీపురంవైపు బయలుదేరారు.

"ఈమె నిప్పుడు ఎక్కడికి తీసుకెళ్లడం?" యమదూత దారిలో అడిగాడు.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను. తిరిగి ఆమెను స్వస్థలానికి చేర్చడంకంటే కొంతకాలం మా మిత్రుని ఇంట్లో సురక్షితంగా ఉంచడం మంచిదనుకుంటున్నాను," అన్నాడు సమరసింహుడు.

"అలాగే చెయ్యండి. మీరు మీపని చూసుకోండి. నేనోకసారి వేరే పనిమీద ఒకచోటికి వెళ్ళి తిరిగి మిమ్మల్ని కలుసుకుంటాను," అన్నాడు యమదూత.

సమరసింహుడు సరేనన్నాడు. యమదూత భవానీ పురంలో ప్రవేశించకుండానే తన గుర్రాన్ని ప్రక్కకు త్రిప్పాడు. సమరసింహుడు తిన్నగా భవానీపురంలో ప్రవేశించాడు.

అప్పటికి దాదాపు తెల్లవార వచ్చింది. తొలితెలిరేఖలు ప్రపంచాన్ని క్రమ్ముకోడానికి సిద్ధంగా ఉన్నాయి. యమదూత గుర్రంమీద అడవి మధ్యగా ముందుకు దూసుకుపోతున్నాడు. అతని మనస్సు ఒక ప్రక్క ఆనందంతో పొంగి పోతోంది. మరొక ప్రక్క ఏదో కలవరపాటుతో క్రుంగిపోతోంది. అతను వేషంకూడా మార్చుకున్నాడు.

యమదూత తిన్నగా బాబాజీ భవనం దగ్గరికి వెళ్ళి గుర్రం దిగాడు. అప్పటికి బాగా తెల్లవారింది. యమదూత వచ్చిన విషయం బాబాజీకి తెలియచేయబడింది. మరి కాసేపటిలో యమదూత ఆయన కెదురుగా వెళ్ళి కూర్చున్నాడు.

"ఏమిటి, ఇంత ప్రొద్దున్నే ఇటు వచ్చావ్?" బాబాజీ యమదూత నడిగాడు.

"కొన్ని ముఖ్య విషయాలు మీతో మాట్లాడాలని వచ్చాను," అన్నాడు యమదూత.

"ఏమిటవి?"

"అలాగే చెయ్యండి. మీరు మీపని చూసుకోండి. నేనొకసారి వేరే పనిమీద ఒకచోటికి వెళ్ళి తిరిగి మిమ్మల్ని కలుసుకుంటాను," అన్నాడు యమదూత.

సమరసింహుడు సరేనన్నాడు. యమదూత భవానీ పురంలో ప్రవేశించకుండానే తన గుర్రాన్ని ప్రక్కకు త్రిప్పాడు. సమరసింహుడు తిన్నగా భవానీపురంలో ప్రవేశించాడు.

అప్పటికి దా:దాపు తెల్లవార వచ్చింది. తొలి తెలి రేఖలు ప్రపంచాన్ని క్రమ్ముకోడానికి సిద్ధంగా ఉన్నాయి. యమదూత గుర్రంమీద అడవి మధ్యగా ముందుకు దూసుకు పోతున్నాడు. అతని మనస్సు ఒక ప్రక్క ఆనందంతో పొంగి పోతోంది. మరొక ప్రక్క ఏదో కలవరపాటుతో క్రుంగిపోతోంది. అతను వేషంకూడా మార్చుకున్నాడు.

యమదూత తిన్నగా బాబాజీ భవనం దగ్గరికి వెళ్ళి గుర్రం దిగాడు. అప్పటికి బాగా తెల్లవారింది. యమదూత వచ్చిన విషయం బాబాజీకి తెలియచేయబడింది. మరి కాసేపటిలో యమదూత ఆయన కెదురుగా వెళ్ళి కూర్చున్నాడు.

"ఏమిటి, ఇంత ప్రొద్దున్నే ఇటు వచ్చావ్?" బాబాజీ యమదూత నడిగాడు.

"కొన్ని ముఖ్య విషయాలు మీతో మాట్లాడాలని వచ్చాను," అన్నాడు యమదూత.

"ఏమిటవి?"

"మొదటిది రణధీర్ విషయం. రెండోది సమరసింహుడి విషయం. మూడోది మంత్రిసాధుకు సంబంధించిన సంగతి."

"ఏం మాట్లాడాలనుకున్నావో అవి మాట్లాడవచ్చు."

యమదూత కొంచెంసేపు మౌనం వహించి నెమ్మదిగా అన్నాడు.

"రణధీర్ గారు బ్రతికే ఉన్నారు."

"ఎక్కడ?" బాబాజీ ఆశ్చర్యాన్ని నటిస్తూ అడిగాడు.

యమదూత దీనంగా బాబాజీ వంక చూస్తూ అన్నాడు.

"ఈ సందర్భంలో మీరుకూడా నన్ను మభ్యపెడుతున్నందుకు విచారిస్తున్నాను. రణధీర్ గారి విషయాలు మీకు పూర్తిగా తెలుసు. ఇప్పుడు నాకు కొన్ని విషయాలు తెలుసు. మీరు పూర్తి వివరాలు నాకు తెలియచేస్తే నేను మీ మాట ప్రకారం నడచుకుంటాను."

బాబాజీకి యమదూత దీనవదనాన్ని చూస్తే కొంత జాలి కలిగింది. ఎల్లాగో అతను రణధీర్ వృత్తాంతం తెలుసుకుని ఉండవచ్చుకూడా. అందుచేత పూర్తి వివరాలతనికి చెప్పడమే మంచిదనుకున్నాడు బాబాజీ.

"సరే. రణధీర్ సంగతులు నీకు పూర్తిగా చెప్పేస్తాను. అతను తన విషయాలు ఎవరికీ చెప్పవద్దని నన్ను కోరడంవల్ల నేనా విషయాలు రహస్యంగానే ఉంచాను. ఇప్పుడు నువ్వెలాగో సగం తెలుసుకున్నావు కాబట్టి అన్ని విషయాలూ నేను చెబుతాను," అంటూ బాబాజీ మంత్రిసాధు దగ్గర రణధీర్ బంధింపబడి ఉన్నాడని తన కలా తెలిసింది,

అతని దగ్గరినించీ రణధీర్‌ను తానెలా విడిపించుకు వచ్చిందీ మొదలైన విషయాలు వివరించి చెప్పాడు.

"కాబట్టి రణధీర్‌ను నేను చంపానన్న అపవాదు నా మీదినించి తొలగిపోయినట్టేగా," అన్నాడు యమదూత ఆనందంగా.

"ఔను. అయితే రణధీర్ ప్రస్తుతం తన రహస్యాన్ని ప్రపంచానికి వెల్లడిచెయ్యకూడదని నిర్ణయించుకున్నాడు. అతను బ్రతికి ఉన్నాడన్న సంగతి నాకు, సమరసింహుడికి, రుక్మిణికి మాత్రమే తెలుసు. ఇప్పుడు నీకు తెలిసింది. కాబట్టి మాలాగే ఆ రహస్యాన్ని నువ్వు కూడా దాచి ఉంచవలసిందిగా నేను కోరుతున్నాను," అన్నాడు బాబాజీ.

"మీ ఆజ్ఞను నేను జవదాటను. రణధీర్ బ్రతికిఉన్నాడు, నాకదేపదివేలు. నేను నిజంగా నేరం చెయ్యలేదని మీరు తెలుసుకుంటే చాలు. కాని మంత్రిసాధు రణధీర్‌ను ఎందుకు బంధించి ఉంచిందీ ఎంత ఆలోచించినా నా కవగాహన కావడంలేదు." అన్నాడు యమదూత.

"సాధు రణధీర్‌ను బంధించి తద్వారా నిన్ను తన వశం చేసుకోవాలని ప్రయత్నించాడు. అలా జరిగిందికూడా. నువ్వతని పక్షాన చేరి కొన్నిసార్లు అతని దుష్కృత్యాలలో భాగం పంచుకున్నావు కూడా." అన్నాడు బాబాజీ.

యమదూత కాసేపు మౌనం వహించాడు. తర్వాత నెమ్మదిగా అన్నాడు.

యమదూత కాసేపు మౌనం వహించాడు.

"రణధీర్ గారు లేకుండా నేను స్వస్థలానికి తిరిగి వెళ్ళ లేను. ఈ విషయం బయట పెట్టవద్దని మీరు కోరారు. అందు నే నిప్పుడేం చెయ్యాలో నాకు తోచడంలేదు. ఏ పనీ లేకుండా సోమరిలా నేను కూర్చోలేను. మీరు నా కేమైనా పని చెప్పండి, చేస్తాను," అన్నాడు యమదూత.

బాబాజీ కొంచెంసేపు ఆలోచించాడు. తర్వాత యమదూత వంక చూస్తూ అన్నాడు.

"మంత్రిసాధును ఒక కంట కనిపెడుతూ ఉండు; చాలు"

తర్వాత ఆ ఇద్దరూ ఇంకే విషయాలూ మాట్లాడుకో లేదు. బాబాజీ దగ్గర సెలవుతీసుకుని యమదూత బయటికి వడిచాడు.

# 5

యమదూత బాబాజీ ఇంటిదగ్గరనుండి గుర్రంమీద వెనక్కి తిరిగాడు. ఇప్పుడు తానిక చేయవలసిన పనేమిటా అన్న ఆలోచన అతనిని ఆక్రమించింది. అతని మనస్సు కుటుంబ విషయాలమీదికి మరలింది.

తన భార్య, కొడుకు ఏమయ్యారో? ఎలా ఉన్నారో? తాను నారకలోకంలో బ్రతుకుతున్నాడు. వాళ్ళ విషయా లేమీ పట్టించుకోవడంలేదు. భార్య ఎక్కడ బంధింపబడి ఉందో, ఏమిటో తెలుసుకోవాలన్న అభిప్రాయం అతని

కష్టమెప్పుడూ కలిగినా ఇతర పనుల సందట్లో ఆ సంగతి అప్పుడే మరచిపోయేవాడు.

భవానీపురంలో దూరదర్శికోసం తన ఇంటికి యమదూత ఒకటి రెండు సార్లు వెళ్ళాడు. కాని ఎక్కడా అతని జాడ లేదు. ఏమయ్యాడో తెలియదు. ఎవరైనా అతనిని కూడా బంధించారో, లేదా ఏదైనా పనిమీద బయలుదేరాడో తెలియడం లేదు.

యమదూత ఈ విషయాలాలోచించుకుంటూ ముందుకు సాగిపోతున్నాడు. తన కిప్పుడు చేయవలసిన పెద్దపనులేమీ లేవు కాబట్టి. ఒక పెద్ద భారం తలమీదినించి తొలగి పోయింది కాబట్టి తానిక తన భార్యాబిడ్డల విషయం కూడా చూసుకోవచ్చు.

రణధీర్ సమస్య ఎలాగో పరిష్కారమైపోయింది. ఇక పోతే తాను చేసిన రెండో నేరం నరేంద్రమహారాజు కోట లోంచి స్వర్ణగ్రంథాన్ని రహస్యంగా దొంగిలించుకు రావడం. ఇప్పుడా స్వర్ణగ్రంథం కూడా తన చేతుల్లో లేదు. ఎక్కడుందీ తెలియదు. ఎలాగైనాసరే ఆ గ్రంథాన్ని సంపాదించి నరేంద్రమహారాజు కప్పగించినాని, లేదా ఆయన కేదైనా మేలుచేసికాని తన ఆ నేరాన్ని కూడా తొలగించుకోవాలని నిశ్చయించుకున్నాడు యమదూత. ఇప్పుడిక తాను చేయవలసిన పనులివే అని అతని నిర్ణయం.

సూర్యుడి కిరణాలు నెమ్మదిగా చురుకెక్కుతున్నాయి. యమదూత మనసు ఆలోచనలతో వేడెక్కుతోంది. గుర్రం

కూడా చాలదూరం నిర్విరామంగా ప్రయాణించి అలసి ఉందేమో మెల్లిగా నడుస్తోంది.

అకస్మాత్తుగా యమదూతకు ప్రక్కనించి గుర్రపుడెక్కల చప్పుడు వినిపించింది. ఆ వైపు తన తీవ్రమైన చూపులు పోనిచ్చాడు యమదూత. కొంచెం దూరాన ఒక ప్రక్కగా ఒక గుర్రం పరుగెడుతోంది. దానిమీద ఒక యువతి పురుష వేషంలో కూర్చుని ఉంది.

మామూలు మనుషులికి ఆమె స్త్రీ అని తెలియకపోయినా యమదూతలాంటి పేరొందిన గూఢచారి కటువంటి విష యాలు తెలుసుకోవడం సులభం.

గుర్రంమీద ఉన్నది ఒక యువతి అని తప్ప ఆ యువతి ఎవరో అతను గుర్తుపట్టలేక పోయాడు. తానింతకుముందు చూసిన వాళ్ళెవరూ కాదని అతననుకున్నాడు.

కాసేపటిలో ఆ గుర్రం యమదూత దగ్గరికి వచ్చి నిల బడింది. దానిమీద ఉన్న ఆ యువతి యమదూత వంక చూసి మందహాసం చేసింది.

"ఎవరు నువ్వు ?" యమదూత కొంచెం గంభీరంగా అడిగాడు.

"నే నెవరినో ప్రస్తుతం చెప్పతలచుకోలేదు. కాని ఒక ముఖ్య విషయం చెప్పడంకోసం నేను మీ దగ్గరికి వచ్చాను," అందామె.

"ఏమిటా విషయం ?"

"రణధీర్ సంగతి !"

"అదే ఏమిటని నే నడుగుతున్నాను."

"ఆయన మీ రందరూ అనుకుంటున్నట్టు చనిపోలేదు."

"మరి?" ఆశ్చర్యాన్ని నటిస్తూ అన్నాడు యమదూత. రణధీర్ రహస్యం తెలుసుకున్న ఈ యువతి ఎవరా అని అతనికి ఆశ్చర్యం కలిగింది.

"అతనొకచోట బందీగా ఉన్నాడు."

"ఎక్కడ?"

"నాకొక ముఖ్యమైన సాయం చేస్తానంటే నేనా రహస్యం చెబుతాను."

"ఏమిటా సాయం?"

"పదివేల నాణాల విలువచేసే సొమ్ము కావాలి."

యమదూత వింతగా ఆ యువతివంక చూశాడు.

"ఎందుకీ ధనం?" అతను ప్రశ్నించాడు.

"అవసరం వచ్చింది ఈ ధనాన్ని మీరు సంపాదించి ఇవ్వగలిగితే రణధీర్ జాడ నేను చెబుతాను," ఆ యువతి అంది.

"అంత ధనం నా దగ్గరలేదు."

"తలచుకుంటే మీరు సంపాదించి ఇవ్వగలరు."

"ఇప్పుడా పని నాకు సాధ్యంకాదు. నేను వేరే పనిమీద ఉన్నాను."

"ఏమిటా పని?"

"ఈ విషయాలన్నీ నువ్వడగడం తప్పు."

ఆ యువతి మందహాసం చేసింది.

"తప్పొప్పుల విషయాలు నాకూ తెలుసు. ఇష్టమైతే చెప్పండి. లేకపోతే లేదు."

'మరి నీ కంత డబ్బు ఎందు కవసరమైందో చెబితే నేను నా పని చెబుతాను."

ఆ యువతి ఒక్క-క్షణం ఆలోచించింది.

"నేను నా అవసరాన్ని గురించి ప్రస్తుతం మీతో చెప్ప తలచుకో లేదు."

"అలాంటప్పుడు నన్నే విషయమైనా అడగడం దేనికి ?" యమదూత కొంచెం కోపంగా అన్నాడు.

'ఒక వేళ సాయంచేస్తారేమోనన్న ఆశతో అడిగాను."

"అసలు అనవసరం."

ఆమె నవ్వింది. "సరే. వెళ్ళిపోతాను. వేరే విధంగా ధనం సంపాదించుకోడానికి ప్రయత్నిస్తాను." అంటూ ఆ యువతి అక్క-డినించి తన గుర్రాన్ని ప్రక్క-కు త్రిప్పింది.

యమదూత అక్క-డే నిలబడిపోయాడు. ఇంత నిర్భయంగా తనతో ఇన్ని విషయాలు, ఇంతసేపు మాట్లాడ గలిగిన ఆ యువతి ఎవరా అని ఆశ్చర్యపోయాడు.

అకస్మాత్తుగా యమదూతకేదో గుర్తు వచ్చింది. రణధీర్ రహస్యం తాను సామంతరాజు కుమార్తె ద్వారా తెలుసుకున్నానని బాబాజీ అన్నాడు. ఆమె నొక స్త్రీ బంధించి ఉంచగా ఆయన అనుచరుడొకతను విడిపించుకు వచ్చాడని చెప్పాడు. ఆ స్త్రీ ఇప్పుడు కనిపించిన యువతి అయి ఉండ వచ్చుననిపించింది యమదూతకి. బాబాజీ చెప్పిన ఆ స్త్రీకి, తానిప్పుడు చూసినామెకు పోలిక లున్నట్టుగా భావించాడు.

తన గుర్రాన్ని కూడా వెనక్కి తిప్పి ఆ యువతిని అనుసరిద్దాం అనుకున్నాడు యమదూత. కాని తా నిప్పు డందుకు

ప్రయత్నించి కూడా ప్రయోజనంలేదని అతను భావించాడు. తాను గుర్రంమీద సద్దుచెయ్యకుండా ఆమె ననుసరించ గలగడం అసంభవం.

"సరే, ఈమె సంగతి తర్వాత చూసుకోవచ్చు," అను కుంటూ యమదూత గుర్రాన్ని అదలించాడు. గుర్రం వేగంగా ముందుకు సాగింది.

ఒక ప్రక్క ఎండ తీవ్రంగా ఉంది. చెట్లక్రింద కొంత చల్లగా ఉన్నా ఆ ప్రాంతంలో చెట్లంత దట్టంగా లేవు. మరొక ప్రక్క యమదూతకు బాగా ఆకలిగా ఉందికూడా. దాదాపు రాత్రినించి ఏమీ తినలేదు. తినడానికి అవకాశం చిక్కలేదు. నిద్రకూడా ముంచుకు వస్తోంది. అలసట మరొక ప్రక్కనించి క్రమ్ముకుంటోంది.

చివరి కెలాగో యమదూత భవానీపురంలో అడుగు పెట్టాడు.

అతను మంథర ఇంటికి చేరుకు నేసరికి బాగా ప్రొద్దె క్కింది. కపాళిని పిల్చి అలసిపోయిన గుర్రాన్ని అతని కప్ప గించి యమదూత మేడమీదికి వెళ్లాడు. మంథర ఒంటరిగా తన గదిలో కూర్చుని ఉంది.

యమదూతను చూడగానే సాదరంగా ఆహ్వానిస్తూ ఆమె ఒక ఉన్నతాసనాన్ని చూపించింది.

"ముందు నాకు బాగా ఆకలిగా ఉంది. తినడానికేమైనా తెప్పించు. ఆ తర్వాత విశ్రాంతి తీసుకోవాలి. నిద్ర తోసుకు వస్తోంది," అన్నాడు యమదూత.

మంథర ఆ గదిలోంచి వెళ్ళిపోయి కాసేపట్లో తిరిగి వచ్చింది. వెనక దాసి పళ్ళెరంలో ఆహారం తెచ్చి యమ దూత ముందుంచింది. ఆకలికొద్దీ అతనాహారాన్ని స్వీకరించి అనంతరం ప్రక్కనే ఉన్న గదిలో మెత్తని పరుపుమీద పవ్వళించాడు. క్షణంలో నిద్రాదేవి అతని నావరించింది.

## 6

మంత్రిసాధు, బికారి గుర్రాలమీద భవానీపురం వైపు ప్రయాణం చేస్తున్నారు. అప్పటికి బాగా ప్రొద్దెక్కింది. సూర్యుని ఎండ తీవ్రంగానే ఉంది. కొంతసేపటి వరకు ఆ ఇద్దరిలో ఎవరూ మాట్లాడలేదు. మౌనంగా ఏవో విషయాలు ఆలోచిస్తూ ముందుకు వెళ్తున్నారు.

"నువ్వు బంధింపబడ్డావన్న సంగతి విని నేను చాలా కంగారు పడ్డాను. నువ్వులేందే నిజంగా నాకేపని చెయ్యడానికీ తోచలేదు. పైగా నిన్ను విడిపించే ప్రయత్నం చేద్దామనుకున్నా నువ్వు ఎక్కడ బందీగా ఉందీ నాకు తెలియలేదు," అన్నాడు మౌనభంగంచేస్తూ మంత్రిసాధు.

"ఆ రోజు సన్యాసి పాటలు పాడుతుండగా జరిగిన సంఘటన తరువాత నాకు తెలివి వచ్చేసరికి నేనొక చీకటి గదిలో ఉన్నాను. వెంటనే ఏదో మోసం జరిగి ఉంటుందని నాకు తెలిసింది. కాని ఏమిటి ప్రయోజనం! నేను బందీని. నాకు సమయానికి ఆహారమిచ్చే దాసి తప్ప ఆ ప్రాంతాల్లో నాకెవరూ కనిపించలేదు. అప్పుడప్పుడూ

ప్రక్క గదుల్లో ఎవరో రహస్యంగా మాట్లాడుకుంటున్న చప్పుళ్లు మాత్రం వినిపించేవి—"

భికారి తన కథనం పూర్తి చెయ్యకముందే సాధు అడిగాడు:

"నువ్వక్కడినించి ఎలా తప్పించుకురాగలిగావు?"

భికారి నవ్వుతూ సమాధానమిచ్చాడు.

"నాకు నిత్యం ఆహారం తెచ్చే దాసీని మోసగించాను. ఆ గదిలోంచి బయటపడ్డాను. నా అదృష్టంకొద్దీ ఆ భవనంలో నాకంట ఎవరూ పడలేదు నెమ్మదిగా భవనంలోంచి బయటపడి చీకటిలో తోటలోని ఒక చెట్టుమీదినించి ప్రహరీ గోడదూకి తప్పించుకున్నాను."

"అయితే నువ్వు బంధించబడింది భవానీపురంలోనేగా?"

"అవును."

"ఆ భవనాన్ని తిరిగి నువ్వు గుర్తుపట్టగలవా?"

"పట్టగలను. ఇంటికి వెళ్ళి అక్కడి పరిస్థితులు చూసుకుని తర్వాత మిగిలిన సంగతులు చూద్దాం."

తిన్నగా భవానీపురంలో ప్రవేశించకుండా భికారి, సాధు తమ గుర్రాలను ప్రక్కకు త్రిప్పి భికారి భవనం వైపు పోనిచ్చారు.

"ఈ రెండు రోజుల్లోనూ తలవని తలంపుగా ఎన్నో విపరీత సంఘటనలు జరిగాయి మనం శత్రువుల చేతుల్లో బాగా చిక్కాం," అన్నాడు సాధు.

"ఔను. అయితే మనం పెద్దగా నష్టపోయిందేమీ లేదనుకుంటాను. నేను తాత్కాలికంగా శత్రువుల చేతిలో

చిక్కినా ఎటువంటి హాని కలగకుండా బయటపడ్డాను. మన మామూలు ఖైదీలలో ఎవరూ విడిపించబడలేదు. ఇక సమరసింహుడి భార్య విషయమే మనం చూసుకోవలసి ఉంది," బికారి అన్నాడు.

"ఔను. ఇదే ముఖ్య విషయం. ఆమెను విడిపించడం కోసమే ఈ ప్రయత్నం జరిగిందని నా అనుమానం. నీలా వేషం వేసుకు నటించిన ఆ శత్రువుల గూఢచారికి ఆమె మీ ఇంట్లో బంధింపబడినట్టు చెప్పానని జ్ఞాపకం," అన్నాడు సాధు.

"కాసేపట్లో ఆ సంగతీ తెలుస్తుందిగా. ఈలోగా కంగారుపడి మనస్సులు చెడగొట్టుకోవడం దేనికి? జరగవలసిందేదో జరగక తప్పదు," బికారి ధైర్యం చెబుతున్నట్టుగా అన్నాడు.

కబుర్లు చెప్పుకుంటూనే ఇద్దరూ బికారి భవనంముందుకు చేరుకున్నారు. ముఖద్వారంగుండా నిరాటంకంగా లోపలికి ప్రవేశించారు. అదే స్త్రీ బికారికి ఎదురు వచ్చి లోపలికి తీసుకు వెళ్ళింది.

విశ్రాంతిగా కూర్చున్న తరువాత బికారి ఆ స్త్రీ వంక అప్యాయంగా చూస్తూ అడిగాడు.

"ఏమీ విశేషాలు లేవుకదా?"

"ఏమున్నాయి. తెల్లవారు ఝామున మీరే వచ్చారుగా," అందామె.

ఈ మాట బికారికి ఆశ్చర్యం కలిగించింది. సాధు వంక ఓసారి కొంచెం కంగారుగా చూసి అన్నాడు.

"రాత్రి నేనిటురాలేదే!"

ఈమాట విని ఆ స్త్రీకూడా కంగారుపడింది.

"తెల్లవారుఝామున మీరిద్దరూ వచ్చారుకదూ?" అంది నెమ్మదిగా.

'నేను కూడానా?" అన్నాడు ఆశ్చర్యంగా సాధు.

"ఔను. మీరిద్దరే. తెల్లవారు ఝామున వచ్చి మీ కొత్త ఖైదీని తీసుకువెళ్ళారుగా," అందామె కొంచెం పరిహాసంగా.

అనుకున్నంతా జరిగింది. ఎవరో మన వేషాలలో వచ్చి ఇంతపనీ చేసి ఉంటారు," అన్నాడు సాధు.

ఆమె మరింత కంగారుగా ఆ ఇద్దరివంకా చూస్తూ హీన స్వరంలో తెల్లవారుఝామున జరిగిందంతా వాళ్ళకు వివరించి చెప్పింది.

బికారి ఇప్పుడేం చేద్దామన్నట్టు సాధు వంక చూశాడు. సాధు విచారంగా బికారివంక చూపులు పోనిచ్చి అన్నాడు.

"మనం కష్టపడి చేసిన పని సునాయాసంగా శత్రువుల వల్ల నాశనం చెయ్యబడింది. ఈ పని సమరసింహుడు, అతని అనుచరుడు చేసి ఉంటారని నాకు అనుమానంగా ఉంది. ముఖ్యంగా నువ్వు బంధింపబడిన ఆ భవనాన్ని గురించి తెలుసుకుంటే కొన్ని విషయాలు తెలియవచ్చు."

'నేనూ అలాగే అనుకుంటున్నాను. ఈ సమయంలో యమదూత మనకు కనిపించినా ప్రయోజనం ఉండవచ్చు. ఒకవేళ అతను మంథర ఇంటిలో మనకు దొరుకుతాడేమో! అక్కడికి వెళ్ళి తర్వాత నేను బంధించబడిన భవనానికి

సంబంధించిన వివరాలు తెలుసుకుందాం," అన్నాడు బికారి.

ఇద్దరూ భవనంలోంచి బయటపడి వీధిలో ఉన్న గుర్రాలెక్కి భవానీపురంవైపు ప్రయాణం సాగించారు. ఇద్దరి మనసులలో ఆందోళన చెలరేగి ఉంది. మంథర భవనం ముందుకి గుర్రాలు వెళ్ళగానే ఇద్దరూ అక్కడ దిగి లోపలికి ప్రవేశించారు. ఈ ఇద్దరి రాకను కపాళి మంథరకు తెలియచేశాడు

మంథర క్రిందికి దిగి వచ్చింది. యమదూత పైన నిద్రపోతూండడంవల్ల ఈ ఇద్దర్నీ క్రింద కూర్చోబెట్టి మాట్లాడడం ఎందుకైనా మంచిదని ఆమె భావించింది.

అయితే సాధు మౌనంగా మేడమీదికి దారితీశాడు. మంథర ఒక ప్రక్క క్రింద కూర్చుందాం అంటున్నా అతను వినకుండా పైకి సాగిపోయాడు. బికారి అతన్ని అనుసరించాడు. మంథరకూడా ఇక లాభం లేదనుకుని పైకి వెళ్ళింది.

యమదూత నిద్రపోతున్న గది ప్రక్క గదిలో తిష్ట వేసిన మంత్రిసాధు మంథర వంక కొంచెం ఆశ్చర్యంగా చూశాడు.

'మొన్నటి సన్యాసి మా ప్రాణాలమీదికి తెచ్చాడు. ముఖ్యమైన ఖైదీలు విడిపించబడ్డారు," అన్నాడు నెమ్మదిగా.

వాడెవడో మనల్ని, బాగా మోసగించాడు. నామూలంగా మీకు కలిగిన ఆపదకు, అంతరాయాలకు విచారిస్తున్నాను," అంది బాధ పడుతూ మంథర.

బికారి విషయం మారుస్తూ అడిగాడు.

"యమదూత ఆ తరువాత ఇక్కడికి ఎప్పుడైనా వచ్చాడా?"

యమదూత ఇక్కడున్నాడన్న విషయం చెప్పడమా మానడమా అని మంథర కాసేపాలోచించింది. ఒకవేళ తానిప్పుడు అబద్ధం చెప్పినా కాసేపటిలో నిజం బయట పడవచ్చని ఆమె సందేహించింది.

"యమదూత ప్రక్క గదిలోనే నిద్రపోతున్నాడు," అంది హీనస్వరంలో.

"అందుకేనా మనం క్రింద కూర్చుందాం అన్నావ్?" అన్నాడు హేళనగా సాధు.

మంథర మంత్రివంక చూస్తూ మందహాసం చేసింది. మంద స్వరంలో సాధుకు కొంచెం దగ్గరగా జరిగి అంది.

"మాకు నిజంగా యమదూతమీద అభిమానం లేక పోయినా మీ మూలంగా అతనిమీద అభిమానం చూపించాల్సి వస్తోంది"

"నా మూలంగా ఎందుకు?" అని ప్రశ్నించాడు మంత్రి.

"అతనికి సంబంధించిన రహస్యాలు, అనేక ఇతర విషయాలు అతనిద్వారా తెలుసుకొని మీకు చెప్పాలంటే నేనతన్ని మీకోసం గౌరవించక తప్పదుగా," అంది మంథర.

"యమదూత ఇక్కడికి ఎప్పుడు వచ్చాడు?" అని అడిగాడు బికారి.

"చాల సేపయింది. రాగానే అలసటగా ఉందని నిద్రకు ఉపక్రమించాడు. ఇంకా లేవలేదు," అని సమాధాన మిచ్చింది శాంభర.

ఇంతలో ప్రక్క గదిలోంచి చప్పుడు వినిపించింది. యమ దూత లేచి ఓసారి కళ్లు నలుముకుని ఇవతలి గదిలోకి వచ్చాడు. ఎదురుగా మంత్రిసాధువు భికారిని చూడగానే అతనికి చాలా ఆశ్చర్యం కలిగింది.

"చివరికి భికారికి విముక్తి కలిగిందనుకుంటాను మహా శయులు ఇటు దయచేశారేమిటో!" అన్నాడు యమదూత వ్యంగ్యంగా.

"నీకోసమే" మంత్రి అన్నాడు.

"ఎందుకు?"

"ఏమైనా విశేషాలు మాకు చెబుతావేమోనని!"

"ఎవరికి సంబంధించిన విశేషాలు?"

"సమరసింహుడి భార్యను ఎవరో విడిపించారు. ఆ విడిపించిందెవరో నీకు తెలుసునేమోనని..."

"విడిపించుకుంది సమరసింహుడే"

"అతనికి సాయంగా ఉన్న మరొక వ్యక్తి?"

"అతని మిత్రుడు. ఆ మిత్రుడితో నాకు పరిచయం లేదు"

"వాళ్ళు మా బందిఖానాలోంచి ఆమెను తీసుకుపోతుంటగా చూసి కూడా నువ్వు ఊరుకున్నావన్న మాట"

"ఔను. సమరసింహుడి భార్య విషయంలో మీకు నేను సాయం చెయ్యలేనని ముందుగా నే చెప్పానుకదూ!"

మంత్రి ఇంకేం మాట్లాడలేదు. బికారి సంభాషణాక్రమాన్ని అందుకున్నాడు.

''నేను శత్రువులద్వారా ఎక్కడ బంధింపబడి ఉందీ మీకు తెలుసా?

'తెలుసు. భవానీపురంలోనే ఒక భవనంలో. ఆ భవనంలోనే సమరసింహుడి మిత్రుడుంటున్నాడు. అయితే అతడెవరో నాకు తెలియదు.''

''ఆ మిత్రుడిని నువ్వు ఇంతకుముందు చూడలేదా?''

'లేదు ఇతనెవరో రంగంలోకి క్రొత్తగా వచ్చి ఉంటాడు. లేదా ఛద్మవేషి అయి ఉండాలి.''

బికారి మంత్రిసాధు వంక చూసి ఏదో సంజ్ఞచేశాడు. సాధు లేచి నిలబడ్డాడు.

'పనిమీద భవానీపురం వచ్చి యమదూత ఉన్నాడేమో ఓసారి చూసిపోదామని ఇటు వచ్చాం. ఇక వెళ్తాం,'' అంటూ సాధు బికారిని వెంటపెట్టుకుని గదిలోంచి వెళ్ళిపోయాడు.

కాసేపు నిశ్శబ్దంగా గడచింది. యమదూత మరోసారి ఒళ్లు విదలించుకుని మంథర కేసి చూశాడు.

'కొన్ని ముఖ్య విషయాలు నీతో మాట్లాడాలనుకుంటున్నాను.''

''నా దగ్గర దాపరిక మేముంది? మీరు మీ ఇష్టం వచ్చిన విషయాలేవైనా మాట్లాడవచ్చు. నాకేమీ అభ్యంతరం లేదు,'' అంది మంథర.

యమదూత ఆమె ప్రక్కనే ఆసీనుడయ్యాడు.

"నా భార్య విషయం నిన్నడగాలని ఎప్పటినించో అను కుంటున్నాను. కాని వీలుపడలేదు. ఏవో పనుల సందట్లో మరచిపోతూ వచ్చాను."

"మీ భార్య విషయం నాకేం తెలుసు ?" అమాయకు రాలిలా అంది మంథర.

"ఇలాగే ఇదివరకొకటి రెండు సార్లు చెప్పావు. కాని నీకామె విషయం తెలుసునని నా నమ్మకం."

"మీరు నన్ను అనవసరంగా అనుమానిస్తున్నారు. ఇలా అనుమానిస్తూ నా దగ్గరకు రావడంకంటే మానుకోవడం మంచిది !"

"పోనీ దూరదర్శి ఎప్పుడైనా ఇక్కడికి నా కోసం వచ్చాడా ?"

"నాకు తెలిసినంతవరకు రాలేదు"

ఈ సందర్భంగా మంథర నిజాన్ని అంగీకరించదనీ, తనకే విషయాలూ చెప్పదనీ యమదూతకు ముందుగానే తెలుసు. అయినా ఆతురతకొద్దీ అడిగాడు. ప్రయోజనం లేక పోయింది.

మళ్ళీ కాసేపు నిశ్శబ్దంగా గడచింది. చివరికి యమదూత ఏదో గుర్తుకురాగా మంథర నడిగాడు.

"నా జీవిత చరిత్రను స్వహస్తాలతో తయారు చేసి నీ కోరిక ప్రకారం నీకిచ్చాను. దానిని తిరిగి నాకిచ్చేస్తావా?"

మంథర వెంటనే సమాధాన మిచ్చింది.

"దాన్ని గురించి అంతగా ఆరాటపడిపోతున్నారే! నేనెక్కడికి పారిపోనుగా. ఇంకా అది పూర్తిగా చదవలేదు. చదవగానే ఇచ్చేస్తాను. లేదా ఇప్పుడే కావాలంటే ఇచ్చేస్తాను."

"వద్దులే. పూర్తిగా చదివింతర్వాతే ఇవ్వు. ఊరికే అడిగాను. దానిని మాత్రం ఇతరుల కంట పడనియ్యకు. చాలా జాగ్రత్తగా దాచి ఉంచాలి సుమా!"

"మీరెందుకో ప్రతి చిన్న విషయానికి నన్ననుమానిస్తున్నారు. నేనెంత బాధ పడతానో అనికూడా ఆలోచించడం లేదు. మీకు సంబంధించిన రహస్య విషయాలను నేనితరులకు చెబుతానా?"

మంథర దీనంగా అన్న మాటలు యమదూతకు చురుకుగా గుచ్చుకున్నాయి. ఇంకేమీ మాట్లాడలేదు. మంథర ముఖం వంక చూస్తూ మౌనం వహించాడు.

## 7

యమదూత ఆ భవనం ప్రధాన ద్వారం దగ్గరికి చేరుకున్నాడు. ఓసారి భవనం వంక పరీక్షగా చూశాడు. మరుక్షణంలో అతనికి కొంచెం ఆశ్చర్యం కలిగింది. అది బాబాజీ భవనం. ఈ విషయం తానింతవరకు గమనించనే లేదు.

"ఎవరు నువ్వు?" కాపలా భటుడు అడిగాడు.

యమదూతను సమరసింహుడితోపాటు లోపలికి వెళ్తుండగా రెండు మూడుసార్లు చూసినా భటుడు మామూలు ప్రకారం తన ప్రశ్న తాను వేశాడు.

"సమరసింహుడుగారు లోపల ఉన్నారా?" యమదూత అడిగాడు.

"ఉన్నట్టున్నారు."

"ఓసారి యమదూత మీ కోసం వచ్చాడని చెప్పు."

యమదూత అన్న మాట వినగానే భటుడు ముఖద్వారం తెరిచాడు.

"లోపలికి వెళ్ళండి. తన కోసం యమదూత వస్తే లోపలికి పంపవలసిందిగా ఆయన నాతో చెప్పాడు," అన్నాడు భటుడు.

యమదూత తిన్నగా లోపలికి వెళ్ళాడు. చుట్టూ నిశ్శబ్దంగా ఉంది. అంత పెద్ద భవనంలోను ఎక్కువమంది నివసిస్తున్న లక్షణాలు లేవు. యమదూత ఇంటి లోపలికి అడుగు పెడదామనుకుంటుండగా సమరసింహుడు ఎదురువస్తూ కనిపించాడతనికి.

"నీకోసమే ఎదురు చూస్తున్నాను. ఇంకా రాలేదని బయటికి బయలుదేరాను."

యమదూత మందహాసంచేస్తూ అన్నాడు.

"రాత్రి నిద్రాహారాలు లేకపోవడంచేత బాగా అలసిపోయాను. భోజనంచేసేసరికి నిద్ర వచ్చింది. లేచేసరికి ఈ వేళయింది."

"నేనూ అలాగే చేశాను. ఇంతకూ విశేషాలేమిటి?" సమరసింహుడడిగాడు.

"మనం మాట్లాడుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి. లోపలికి వెళ్దాం," అన్నాడు యమదూత.

సమరసింహుడు యమదూతను వెంట పెట్టుకుని ఒక గదిలో ప్రవేశించాడు. ఆ గదిలో మరెవరూ లేరు.

ఒక ఆసనం మీద సమరసింహుడు కూర్చుంటూ మరొక ఆసనం యమదూతకు చూపించాడు. యమదూత కూడా విశ్రాంతిగా కూర్చున్నాడు. ప్రక్కనే ఉన్న కిటికీలోంచి బయటి చెట్లు ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి.

''ఇంతకీ నువ్వెక్కడికి వెళ్ళి వచ్చినట్టు ?'' సమరసింహుడు యమదూత నడిగాడు.

''బాబాజీ దగ్గరికి వెళ్ళాను. ఆయనతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాను. ముఖ్యంగా మీ మిత్రుడి విషయం...'' అంటూ యమదూత క్రీగంట సమరసింహుడి వంక చూశాడు.

''మా మిత్రుడి విషయం ఏం మాట్లాడారు ?'' సమరసింహుడు కొంచెం ఆశ్చర్యంగా అడిగాడు.

''ఏమీ లేదులెండి. ఇప్పుడు ముఖ్యంగా ఒక విషయం మీతో చెప్పడానికి వచ్చాను.'' అన్నాడు విషయం మారుస్తూ యమదూత.

''ఏమిటది ?'' సమరసింహుడడిగాడు.

''ఇక్కడ విశేషాలేం జరగలేదా ?'' యమదూత ఎదురు ప్రశ్న వేశాడు.

''అన్నట్టు చెప్పడం మర్చిపోయాను. బికారి తప్పించుకు పోయాడు.'' సమరసింహుడు బాధగా అన్నాడు.

"తప్పించుకుపోయాడన్న సంగతి నాకు తెలుసు. ఆ విషయం మాట్లాడడానికే ముఖ్యంగా ఇప్పుడు వచ్చాను," అన్నాడు యమదూత.

"అతనెలా తప్పించుకుందీ మాకు సరిగా తెలియలేదు. అతనికి ఆహారమందించే దాసి స్పృహ కోల్పోయి పడి ఉంది," అన్నాడు సమరసింహుడు.

"అతను తప్పించుకు పోయినందువల్ల మనకు పెద్ద నష్ట మేమీ లేదు. కాని మరొక విధంగా అది మీకు హానికరం," యమదూత అన్నాడు.

సమరసింహుడేదో ఆలోచనగా మునిగిపోయి కాసేపటి వరకు మాట్లాడలేదు.

"బికారి సాధుకి అన్ని విషయాలూ చెప్పి ఉంటాడు. తానీ భవనంలోనే బంధింపబడినట్టు తెలుసుకున్న బికారి సాధుకీ విషయం చెప్పకపోడు. ఆ కారణంగా ఎప్పుడో ఒకసారి వాళ్ళిక్కడికి వచ్చి పడతారు," అన్నాడు యమ దూత మళ్ళీ.

"ఔను. నిజంగా ఇది చాలా అపాయకరమైన విషయమే. అతనితో కూడా ఈ విషయం చెప్పి ఏదో ఒక ఉపాయం ఆలోచించాలి."

"ఆలోచించవలసిందేమీ లేదు. భవనం చుట్టూ కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేసుకోవాలి. లేదా భవనం ఖాళీ చేసి వెళ్ళి పోవాలి."

"వెళ్ళిపోవడమే మంచిదని నా అభిప్రాయం. మనం ఎంత కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినా కాని సమ

యంలో శత్రువుల గూఢచారులు భటులను మోసగించి లోపలికి ప్రవేశించవచ్చు.”

సరిగ్గా ఇదే సమయంలో సమరసింహుడి మిత్రుడుకూడా ఆ గదిలోకి వచ్చాడు.

“యమదూత వచ్చాడన్నమాట, నాకు తెలియనేలేదు. ఏమిటి విశేషాలు?” అన్నాడు.

సమరసింహుడు తామిద్దరూ మాట్లాడుకున్న విషయాలన్నీ తన మిత్రుడికి చెప్పి వినిపించాడు. అతనుకూడా కాసేపాలోచిస్తూ నిలబడిపోయాడు.

“మనం వెంటనే ఓసారి బాబాజీని కలుసుకుంటే మంచి దనుకుంటాను,” అన్నాడతను చివరికి.

“శత్రువులు భవానీపురంలోని ఈ స్థావరాన్ని తెలుసుకున్నా ఫర్వాలేదనుకుంటే తాపీగానే అన్ని పనులూ చేయవచ్చు. లేకపోతే ఇబ్బంది కలుగుతుంది,” అన్నాడు యమదూత.

సమరసింహుడు తన మిత్రుడి వంక చూశాడు.

“మీ రిక్కడే ఉండి జాగ్రత్త వహించండి. నేనీలోపున బాబాజీని కలుసుకుని తిరిగి వస్తాను,” అన్నాడు.

సరేనన్నా డతని మిత్రుడు. యమదూత వాళ్ళ సంభాషణ వింటూ కూర్చున్నాడు. ఏమీ మాట్లాడలేదు.

“బాబాజీ ఇంటిదగ్గరే ఉన్నారా? ఎక్కడికైనా బయలుదేరారా?” అని యమదూత నడిగాడు సమరసింహుడు.

"ఎక్కడికీ వెళ్లలేదు. ఇంటిదగ్గరే ఉన్నారు. నేను ఆయన గదిలోంచి బయటికి రాగానే నరసింగభూపతి ఆయనను కలుసుకోడానికి వెళ్ళాడు," అన్నాడు యమదూత.

"నరసింగభూపతి వచ్చాడా?" సమరసింహుడు కొంచెం ఆతురతగా అన్నాడు.

"ఔను."

"అయితే ఆయనను కలుసుకోవాల్సిన పని నాకూ ఉంది."

"కాని మీరు వెళ్ళేవరకు ఆయన అక్కడ ఉండక పోవచ్చు."

"ఉంటేనే మాట్లాడతాను. లేకపోతే ఏం చెయ్య గలను!"

సమరసింహుడు ఆసనంమీదినించి లేచాడు. జాగ్రత్తగా ఉండమని తన మిత్రుడిని హెచ్చరించి యమదూతతో సహా బయటికి నడిచాడు. యమదూత మౌనంగా అతనిననుసరిం చాడు.

"నేనిక ఉంటాను," అన్నాడు భవనంలోంచి బయట పడగానే యమదూత.

సమరసింహుడు అంగీకారసూచకంగా తల ఊపి వేగంగా ముందుకు సాగిపోయాడు. వెళ్తున్న అతని వంక కాసేపు వింతగా చూసి తర్వాత ప్రక్కకు తిరిగాడు యమదూత.

భూగృహం వెళ్ళి మంత్రిసాధును ఒక కంట కనిపెడుతూ ఉండవలసిన బాధ్యత తనది. అయితే తానతనికి శత్రువుల్లా

కనిపించ కూడదు. మిత్రుడిలాగే వ్యవహరిస్తూ పనులు చక్క బెట్టుకోవాలి.

ముఖ్యంగా మంత్రిసాధు ఇప్పుడు అతి ముఖ్యమైన రాచ కార్యాలలో జోక్యం కలిగించుకుంటున్నట్టుగా తనకు తెలిసింది. ఇందులో ఎంత నిజమో, ఎంత అబద్ధమో !

అకస్మాత్తుగా యమదూతకు తన గుహ గుర్తుకు వచ్చింది. తన అనుచరులంతా అక్కడే ఉండి ఉంటారు. వాళ్లకేం పనిలేదు కూడా. ఓసారి తాను అక్కడికి కూడా వెళ్ళివస్తే బాగుంటుంది.

ముందు భూగృహానికి వెళ్ళి అక్కడి పరిస్థితులు చూసి, ఆ తర్వాత గుహకు వెళ్ళి అవసరమైతే కొందరు అనుచరులను వెంటపెట్టుకు రావచ్చునని నిశ్చయించుకున్నాడు యమదూత. ఆ నిర్ణయం ప్రకారం భూగృహంవైపు సాగి పోయాడు.

## 8

గుబురుగా పెరిగిన చెట్లమధ్యగా సన్నని కాలిబాట ఒకటి ముందుకుపోతోంది. అది మెలికలు తిరిగిన పాములా చాలా వంకరలు తిరిగింది. బికారి ఒంటరిగా ఆతురతగా నడుస్తున్నాడు.

చివరికతను కాలిబాటనుండి ప్రక్కకు తిరిగి వరుసగా కొండ గుహలవైపు నడిచాడు. ఆ కొండ గుహలు భూగృహానికి చాలా సమీపంలోనే ఉన్నాయి. ఆ గుహలలో

కొన్నిటిలోంచి కొన్ని రహస్య స్థలాలకు సొరంగమార్గాల్లో కూడా ఉన్నాయి.

బికారి తిన్నగా వెళ్ళి ఒక గుహ దగ్గర ఆగాడు. అతని అడుగుల చప్పుడు వినగానే ఒక వ్యక్తి గుహలోంచి బయటికి వచ్చాడు. ఇద్దరూ సాదరంగా ఒకరికొకరు అభివాదాలు చేసుకున్నారు.

"కొంచెం ఆలస్యమైంది," అన్నాడు బికారి అతనివంక చూస్తూ.

"అసలు నువ్వు వస్తావో రావోనని సందేహించాను," అన్నాడా వ్యక్తి.

"ఎందుకు రాను. తప్పకుండా వస్తానని చెప్పానుగా," అన్నాడు బికారి.

"అన్నప్పటికీ ఏదైనా అవసరమైన పని ఉండి ఆగి పోయావేమో ననుకున్నాన్లే," ఆ వ్యక్తి అన్నాడు.

తర్వాత కాసేపు ఎవరూ మాట్లాడలేదు. నిశ్శబ్దం అక్కడ ఆవరించింది.

చివరికి బికారి అన్నాడు. "నీ కోరికను మంత్రిగారికి విన్నవించాను. ముందాయన అంగీకరించలేదు. కాని తర్వాత నా బలవంతంమీద ఎలాగో సరే నన్నారు. అన్నప్పటికీ ఆయనకు డబ్బుమీద మమకారం ఎక్కువని నేను ముందుగానే చెప్పాను కదూ!"

"నువ్వు చెప్పిన ప్రకారం పదివేల నాణాలు నేనెలాగో కష్టపడి సిద్ధంగా ఉంచాను," బికారి తన మాటలు పూర్తి చెయ్యకముందే మధ్యలో ఆ వ్యక్తి అన్నాడు.

ఆ మాట విన్న బికారి ఆనందంగా ఆ వ్యక్తి వంక చూశాడు.

"అయితే ఇక సందేహించాల్సిందేమీ లేదు. మనం తలచుకున్న పని నిర్విఘ్నంగా కొనసాగిందన్నమాటే."

"నిన్ను నమ్మి కార్యభారమంతా నీమీద తోశాను. ఖర్చు పెట్టడానికి పూనుకున్నాను. నీటముంచెడమో, పాల ముంచడమో బాధ్యతంతా నీదే," ఆ వ్యక్తి అన్నాడు.

బికారి అతనివంక సంతోషంగా చూస్తూ అన్నాడు.

"నేనుండగా నువ్వు భయపడాల్సిన అవసరంలేదు. నీ కూతురు మహారాణి అయిందన్నమాటే!"

"నా ఆరోగ్యం సరిగా ఉండడం లేదన్న సంగతి నీకు తెలుసు. నాకు సంతానంకూడా అదొక్కతే. దానిని మహారాణిగా చూసి చనిపోవాలని ఆశ. ఆ ఆశను తీర్చుకోవడం కోసం అన్నిటికీ సిద్ధపడి ధనం ప్రోగు చేశాను," అన్నాడా వ్యక్తి.

"సరే. ఈ సంగతి మంత్రిగారికి చెబుతాను. తర్వాత ఏం చేయాల్సి ఉంటుందో ఆయనతో వివరంగా మాట్లాడి నీకు ఉత్తరం రాసి పంపుతాను. ధనం మాత్రం సిద్ధంగా ఉంచు. అవసరమైనప్పుడు ఆయనను తీసుకు వస్తాను. ఆయనే స్వయంగా నీ దగ్గరనుండి దానిని స్వీకరిస్తారు," అన్నాడు బికారి.

అతను మాట్లాడలేదు. ఏదో ఆలోచన అతని మనస్సు నావరించినట్టుంది.

"ఏమిటాలోచిస్తున్నావ్?" అన్నాడు బికారి.

"ఏమీలేదు. ఇక వెళ్తా. త్వరలో నీ దగ్గరినించి ఉత్తరం కోసం ఎదురు చూస్తూంటా," అన్నాడతను.

బికారి మందహాస పూర్వకంగా తల ఊపాడు. ఆ వ్యక్తి గుహలోంచి బయటపడి కుడిప్రక్కగా వెళ్ళి తర్వాత అడవి చెట్లలో లీనమైపోయాడు.

అతను కనిపించకుండా పోయింతర్వాత బికారి ఎడమ ప్రక్కకు తిరిగి కొండలబారు వెంబడే కొంత ముందుకు సాగాడు. చివరికి ఒక గుహలో ప్రవేశించాడు. అక్కడ బాగా చీకటిగా ఉంది. గుహ పొడుగ్గాకూడా ఉందేమో లోపలికి వెళ్ళినకొద్దీ మరింత అంధకారంగా ఉంది.

బికారి ఆ గుహలో ఒక మూలగా వెళ్ళి అలవాటు ప్రకారం అక్కడున్న ఒక పెద్దరాతిని తొలగించాడు. ముందున్న సొరంగంలో ముందుకు సాగాడు. కొద్దిదూరం వెళ్ళగానే ఆ సొరంగం అంతమైంది. అక్కడి తలుపు తెరచుకుని బికారి లోపలికి అడుగుపెట్టాడు.

అదొక పెద్ద గదిలా ఉంది. ఆ గదిలోకి అక్కడక్కడి నించి కొంచెం వెలుగు వస్తోంది. గదిలో ఒక మూలగా నాలుగైదు ఆసనాలు ఉన్నాయి. ఒకదానిమీద మంత్రి సాధు కూర్చుని ఉన్నాడు. అతనికి ఎదురుగా ఒక భటుడు నిలబడి ఉన్నాడు. మిగిలిన ఆసనాలన్నీ ఖాళీగా ఉన్నాయి.

బికారి గదిలోకి అడుగుపెట్టగానే సాధు అతనిని ఆనందంగా ఆహ్వానించాడు. బికారి కూడా మందహాసం చేస్తూ వెళ్లి అతనికి ఎదురుగా ఒక ఆసనంమీద కూర్చున్నాడు.

"ఏమిటి విశేషాలు?" అని అడిగాడు సాధు ఆతురత కొద్దీ బికారిని.

"పెద్దగా ఏమీ లేవు. మీరు కనిపించక పోవడంతో మహారాజు కంగారు పడుతున్నారు. నన్ను రెండు సార్లు పిల్చి అడిగారు మిమ్మల్ని గురించి. నాకు తెలియదు. ఏమైందీ తెలియలేదన్నాను. సమరసింహుడు గారాయన మీద కత్తి కట్టారు. ఆయన ఒక వేళ మంత్రిని బంధించి ఖైదు చేశారేమో అనికూడా అన్నాను. ఈ మాటవిన్న మహారాజుగారేమీ మాట్లాడలేదు," అన్నాడు బికారి.

"నాకు తగిన వాడివే నువ్వు," మంత్రి సాలోచనగా అన్నాడు.

బికారి మాట్లాడలేదు. మంత్రి ఎదురుగా ఉన్న భటుడిని వెళ్ళిపొమ్మని సంజ్ఞ చేశాడు. భటుడు మౌనంగా ఆ గది లోంచి సారంగం వైపు వెళ్ళిపోయాడు.

"ఇందు విషయమేమైంది?" అన్నాడు సాధు.

"మనం కోరుకున్నట్టే అయింది. అతడు పదివేల నాణాలను సిద్ధంగా ఉంచాడట! మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు తెచ్చుకోవచ్చు," బికారి అన్నాడు.

"అయితే మనం మన ప్రయత్నం మీద ఉండవచ్చునన్నమాట!"

"ఔను. త్వరలోనే వివరాలతో ఉత్తరంరాసి పంపిస్తానని అతనితో చెప్పి వచ్చాను."

"అలాగే ఒక ఉత్తరం రాయి. ఇక్కడ పరిస్థితులన్నీ సక్రమంగానే ఉన్నట్టు, నేను నీకు పూర్తిగా ఆ విష

యంలో సాయంచేస్తున్నట్టు రాయి. కళ్యాణికి బదులుగా పెళ్ళి అనంతరం మీనాలో ఇందును ప్రవేశపెట్టే ఏర్పాటును గురించి రాయి. ఇందును సమయానికి సిద్ధంగా ఉంచే ఏర్పాటు చెయ్యమను, మిగిలినవన్నీ నేను చూసుకుంటానని రాయి."

"అలాగే రాస్తాను. కాని మహారాజుగారు బ్రతికి ఉండగా ఇది సాధ్యమా అని అనుమానంగా ఉంది నాకు."

"ఈ లోపుగానే మహారాజు గారిని పరలోకానికి పంపే ఏర్పాటు నేను చేస్తున్నానుగా; మన మీద ఎలాంటి అనుమానం కలగకుండా ఆ పని జరిగిపోయేట్టు నేను చూస్తాను."

"మీరీ సందర్భంలో బయటికి వచ్చి అందరి ఎదుట పడడం మంచిది కాదు."

"నేనిక్కడినించి కదలను. నేను చేయతలచుకున్న పనులన్నీ ఇక్కడినించి జరగాల్సిందే. ఇక నా పనులన్నిటికీ ఇదే కార్యరంగం. ఒకవేళ బయటికి వెళ్ళాల్సిన అవసరం వచ్చినా మారు వేషంలోనే."

"ఇందును మహారాణిగా చేసినందువల్ల మనకు ప్రయోజనమేమిటో మీరు చెప్పనేలేదు."

"ఇందులో చెప్పేదేముంది ? ఆలోచిస్తే నీకే తెలుస్తుంది. ఇందు మహారాణి కాగానే మన చేతిలో పడిందన్నమాటే. తాను మహారాణిగా ఎల్లకాలం ఉండాలంటే మనమాట వినక తప్పదు. అప్పుడామె సాయంతో రఘువీర్‌ను ఖైదీ చేసి ఆయన ఏదో వ్యాధితో చనిపోయినట్టుగా ప్రజలకు తెలియ

చేసి ఆమె మహారాణిగా ఉండగా మనం మహారాజ్య మేల వచ్చు. అప్పుడు మన కెదురుండదు.''

''మీ ఆలోచనలు నిజంగా మహత్తరమైనవి.''

''కాక మరేమిటి? ఈ ఆలోచనలన్నీ లేకపోతే మనమూ మామూలు మంత్రిలా రాజ్యంలోనే మహారాజు గారి పాదసేవచేస్తూ కూర్చుని ఉంహేవాళ్ళం.''

బికారి సాధు మాటలకు నవ్వాడు. తర్వాత కొంచెం సేపు ఆలోచించి మళ్లీ అడిగాడు.

''మన ఈ ప్రయత్నాలకు బాబాజీ అడ్డుపడడు కదా?''

''బాబాజీకి నా మీద నమ్మకం ఉంది. ఆయన ఇతరులు చెప్పే ప్రతి విషయాన్ని నమ్మేరకం కాదు. ఇకపోతే యమదూత ఈ విషయాలలో అక్కట్టె జోక్యం కలిగించుకోడనే నా ఉద్దేశం. ఒక వేళ జోక్యం కలిగించుకున్నా, అతనికి ధనాశ ఎక్కువ. ఎంతో కొంత ముట్టచెబితే మారు మాట్లాడడు. ఇకపోతే ముఖ్యంగా మనకీ విషయాలలో ఎదురు వచ్చే వ్యక్తి సమరసింహుడొక్కడే. అతని నెలాగైనా బంధించి ఎవరికీ తెలియనిచోట బంధించాలి. అతనిని మనం బంధించామన్న అనుమానం కూడా ఎవరికీ కలగకూడదు. లేదా వీలయితే అతనిని కూడా మరో లోకానికి సాగనంపితే మరీ మంచిది,'' అన్నాడు సాధు.

''మీ ఆజ్ఞ ప్రకారం సమరసింహుడిని బంధించడానికి తగిన ఏర్పాట్లు చేశాను. భవానీపురంనించి అతను బాబాజీని కలుసుకోడానికి వెళ్తున్నాడని తెలిసింది. వెంటనే కొందరు

అనుచరుల్ని పంపాను. అదృష్టవశాత్తు దొరికితే దొరక వచ్చు."

"అతను దొరికితే ఎక్కడికి తీసుకురమ్మన్నావ్ !"

"ఇక్కడికే తీసుకు రమ్మన్నాను. తర్వాత మీ ఇష్టం ప్రకారం చెయ్యవచ్చునని నా ఉద్దేశ్యం."

"మన ఈ స్థావరం విషయం ఎవరికీ తెలియనివ్వకూడదు. పరాయివాళ్లనిక్కడికి తీసుకు వచ్చేప్పుడు కళ్ళకు గంతలు కట్టి కాని, స్పృహ లేకుండా చేసికాని తీసుకురావాలి.

"నేనూ అలాగే అందరు అనుచరులతోను చెప్పాను. మన అనుచరులుకూడా అంత తెలివి తక్కువవాళ్ళు కారు లెండి."

"ఒకసారి రఘువీర్‌నుకూడా ఇక్కడికి తీసుకువస్తే మారు వేషంలో అతనితో మాట్లాడి అతనిని హెచ్చరించాలని ఉంది."

"ఒక్క రఘువీర్ గారినేకాదు, మన పనుల కడ్డు తగులు తున్న అందరినీ అలాగే చెయ్యవచ్చు."

ఇంతలో భటుడాగదిలోకి వచ్చాడు.

"రాజవైద్యుణ్ణి తీసుకువచ్చారు. లోపలికి పంప మంటారా ?"

"పంపించు," అన్నాడు మంత్రి.

భటుడు వెళ్ళిపోయాడు. మరి కాసేపటికి కళ్లకు గంతలు కట్టి ఉన్న ఒక వ్యక్తిని ఇద్దరనుచరులు ఆ గదిలోకి తీసుకు వచ్చారు. తర్వాత అతని కళ్లమీదినించి గంతలు తీసి వేశారు.

"కూర్చోండి వైద్యుడుగారూ!" అన్నాడు సాధు అతనికో ఆసనంచూపిస్తూ ఆదరపూర్వకంగా.

రాజవైద్యుడు ఆసీనుడయ్యాడు. ఓసారి మంత్రి వంక, తర్వాత బికారివంక చూసి చిరునవ్వు నవ్వాడు.

"మనం మొందొకసారి అనుకున్న పనిని ఇప్పుడు ప్రారంభించాలి," అన్నాడు మంత్రిసాధు రాజవైద్యుడి వంక చూస్తూ.

"నేను మీ ఆజ్ఞకోసమే ఎదురు చూస్తున్నాను. మీరు కానిమ్మంటే నేను మందు కడుగువేస్తాను," అన్నాడు రాజవైద్యుడు ఉత్సాహంగా.

"కాని ఈ రహస్యం మరెవరికీ తెలియకూడదు సుమా! లేకపోతే ప్రాణాలమీదికి వస్తుంది."

"ఈ సంగతి మీరు చెప్పాలా? ఈ రహస్యం బయట పెడితే మీ కెంత అపాయమో, నాకూ అంతేనని నాకు తెలియదూ!"

"అందుకే జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నాను. ఈ పనిలో నువ్వు సఫలీకృతుడవైతే నువ్వు కోరిన బహుమాన మిస్తాను."

"మీరు మహాదాతలు. మీరు అండగా ఉండగా నా కెలాంటి కొదవారాదని నాకు తెలుసు."

మంత్రి రాజవైద్యుడి మాటలు విని చిరునవ్వు నవ్వాడు. బికారి కూడా మందహాసం చేశాడు.

"ఇక మీ పనిలో మీరు ముందుకు సాగవచ్చు. ఈ సంగతి తెలియ చెయ్యడానికే మిమ్మల్ని పిలిపించాను," అన్నాడు మంత్రి.

"మీ ఆజ్ఞ ప్రకారం ఏం చెయ్యమన్నా చేస్తాను," అన్నాడు రాజవైద్యుడు.

వైద్యుడి ప్రక్కనే నిలబడి ఉన్న అనుచరులికి మంత్రి సంజ్ఞ చేశాడు. మరుక్షణంలో వాళ్ళు రాజవైద్యుడి కళ్ళకు గంతలుకట్టి ఆ గదిలోనుండి తీసుకుపోయారు. తర్వాత కాసేపాగదిలో నిశ్శబ్దం ఆవరించింది.

"రఘువీర్‌ను ఒక కంట కనిపెడుతూండవలసిన అవసరం ఉంది. నువ్వా విషయంలో కొంచెం శ్రద్ధ వహించాలి," అన్నాడు మంత్రి బికారితో.

"అలాగే. అంతకుమించి నాకు పెద్ద పని మాత్రం ఏముంది!" బికారి అన్నాడు.

ఆ గదిలో తిరిగి నిశ్శబ్దం ఆవరించింది. మంత్రిసాధు ఏదో ఆలోచనలో మునిగిపోయాడు. కాసేపట్లో వాతావరణం గంభీరంగా మారింది.

# 9

"సమరసింహుడు ఏమైందీ తెలియలేదు. ఎంత వెదకినా అతని జాడ లేదు," అన్నాడు మారువేషంలో ఉన్న రణధీర్ దీనంగా బాబాజీతో.

"నా దగ్గరికని బయలుదేరిన అతను ఏమయ్యాడో ఆశ్చర్యంగానే ఉంది. ఎవరైనా బంధించి ఉండవచ్చు," అన్నాడు బాబాజీ.

"ఔను. లేకపోతే అతను ఇన్ని రోజులు మనకు కనిపించకుండా ఉండడు. అతను ఎంతకూ తిరిగి రాకపోవడంతో నేను ఏం జరిగిందీ తెలియక భవానీపురంలోని ఆ భవనాన్ని ఖాళీచేసి వచ్చాను," రణధీర్ అన్నాడు.

బాబాజీ ఆలోచనలో పడ్డాడు. సమరసింహుడిని ఎవరు బంధించినట్టు. సాధు బంధించి ఉంటే మామూలుగా అతని స్థావరాలన్నీ తనకు తెలుసు. అక్కడెక్కడా సమరసింహుడు తనకు కనిపించలేదు. ఈ విషయం తనకు చాలా వింతగా, ఆశ్చర్యకరంగా ఉంది.

"సమరసింహుడితోపాటు యమదూత కూడా బయలుదేరి వెళ్ళాడు. అందుచేత యమదూతనుకూడా కొంచెం అనుమానించాల్సిన అవసరం ఉంది," అన్నాడు రణధీర్ సందేహంగా.

"యమదూతను ఈ సందర్భంలో అనుమానించి ప్రయోజనంలేదు. అతని దగ్గరినించి ఈరోజునే నాకొక లేఖ చేరింది. అతను భూగృహం వెళ్ళాడట. అక్కడ మంత్రిగాని, భిక్షారిగాని కనిపించలేదట. ఇక తన గుహకు వెళ్ళానని వ్రాశాడు. విశ్రాంతి తీసుకుంటున్నానన్నాడు. అవసరం వస్తే జాబు వ్రాసి పంపితే వచ్చి వాలతానన్నాడు." బాబాజీ యమదూతను సమర్థిస్తూ అన్నాడు.

"మరి ఈ సందర్భంలో ఎవరి ననుమానించాలి ?" రణధీర్ ఆలోచిస్తూ ప్రశ్నించాడు.

"మంత్రిసాధు మీదికే నా అనుమానం పోతోంది. అతనే సమరసింహుడిని బంధించి మనకు తెలియని చోట ఎక్కడైనా బంధించి ఉండాలి," అన్నాడు బాబాజీ.

"నాకు మరో అనుమానంకూడా కలుగుతోంది. మంత్రి సాధు మహారాజుగారి దగ్గర సమరసింహుడిమీద లేనిపోని నేరారోపణలు చేసి ఆయనకు కోపం కలిగించాడని మనకు తెలిసిందిగదా! ఒకవేళ మహారాజే ఈ పని చేయించాడేమోనని!" తన మనస్సులోని ఉద్దేశాన్ని వెలిబుచ్చాడు రణధీర్.

"అసంభవం. మహారాజెప్పటికీ ఇలా చెయ్యడు. ఆయనకు నిజంగా కోపంవస్తే పిలిపించి చీవాట్లు వేస్తాడు, అంతే." ధృఢ నిశ్చయంతో అన్నాడు బాబాజీ.

"అయితే ఇక మంత్రిసాధు ఒక్కడే నిజంగా అనుమానించదగిన వ్యక్తి అన్నమాట."

"ఔను. అతనిని కలుసుకుని అతనిద్వారా ఈ రహస్య విషయాలు బయటికి లాగడానికి నేను ప్రయత్నిస్తాను."

"నేనుకూడా మీకు సాయం వస్తాను."

"వద్దు. మీరిక విశ్రాంతి తీసుకోవడం మంచిది. మీరీ విషయాలలో అనవసరంగా జోక్యం కలిగించుకోకండి. యమదూతమీద మీకున్న క్రోధాన్ని మీరు తగ్గించుకోవడం మంచిదని నా ఉద్దేశం."

రణధీర్ మాట్లాడలేదు. బాబాజీ అతని వంక చూస్తూ కాసేపు మౌనం వహించాడు. ఇంతలో ఒక భటుడు గదిలో ప్రవేశించాడు.

"రఘువీర్ గారి దగ్గరినుండి ఒక భటుడు వచ్చాడు. మీతో పని ఉందట," అన్నాడు భటుడు బాబాజీ వంక చూస్తూ.

"లోపలికి పంపించు," అన్నాడు బాబాజీ.

భటుడు గదిలోంచి బయటికి వెళ్ళిపోయాడు. కాసేపు గదిలో నిశ్శబ్దం ఆవరించింది.

"ఇక నేను వెళ్తాను. సమరసింహుడిని విడిపించే పని మీరు చూస్తారు కదూ?" అన్నాడు రణధీర్.

"సరే," అన్నాడు ఏదో ఆలోచిస్తూ బాబాజీ.

రణధీర్ ఆ గదిలోంచి వెళ్ళిపోయాడు. మరి కాసేపట్లో ఒక భటుడు గదిలోకి వచ్చి బాబాజీకి నమస్కారం చేశాడు. అతని ముఖం చాలా దీనంగా ఉంది.

"ఏమిటి విశేషాలు?" బాబాజీ అడిగాడు.

"యువరాజు రఘువీర్ గారు ఈ ఉత్తరం పంపారు. ఉత్తరం చూడగానే వెంటనే బయలుదేరి రావలసిందిగా కోరారు," అన్నాడొక ఉత్తరాన్ని బాబాజీ చేతి కందిస్తూ భటుడు.

బాబాజీ ఆ ఉత్తరాన్ని అందుకుని మడతవిప్పి చదవనారంభించాడు.

"బాబాజీకి,

అత్యంత విషాదకరమైన సంఘటనలను గురించి మీకు వ్రాస్తున్నాను. ఇది రాసేప్పుడు నా మనస్సు మనస్సులో

లేదు. నాన్నగారు దివంగతులయ్యారు. మరణానికి కారణం ఏదో వ్యాధి అని రాజవైద్యుడంటున్నాడు. ఒక ప్రక్క మంత్రి సాధు జాడలేదు. ఏమయిందీ తెలియడంలేదు. సమర సింహుడుకూడా కనిపించకుండా పోయాడు. ఈ సందర్భంలో మీరు వచ్చి నాన్నగారి అంత్యక్రియల విషయంలో బాధ్యత వహించి నాకు సాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

రఘువీర్"

ఆ ఉత్తరం చదవగానే బాబాజీ కళ్లు చెమ్మగిల్లాయి. బాధగా ఒక్కక్షణం ఆలోచించాడు. రకరకాల స్మృతులు ఆయన మనస్సులో మెదిలాయి. ఈ మధ్య జరుగుతున్న సంఘటనలు ఆయనకు వింతగా కనిపించసాగాయి. సమర సింహుడు ఏమయ్యాడో తెలియదు! అతనిని మంత్రిసాధు బంధించి ఉంటాడని తామనుకుంటుండగా ఇప్పుడు మరొక వార్త అందింది. సాధు కూడా అయిపులేడట! అయితే ఇది ఏమయిపోయినట్లు!

ముఖ్యంగా మహారాజు మరణ వార్త బాబాజీకి చాలా బాధ కలిగించింది. ఇంత అకస్మాత్తుగా ఆయన మరణ వార్త వినాల్సి వస్తుందని తాననుకోలేదు. రఘువీర్‌కి త్వరలోనే వివాహం తలపెట్టి, ఆ శుభకార్యం పూర్తికాకుండానే ఆయన అస్తమించాడు. ఒక ప్రక్క ఆయన మరణానికే కాకుండా, అనుకున్న శుభకార్యం సరిగా జరుగుతుందో లేదో నన్న బాధ కూడా బాబాజీ నావరించింది.

బాబాజీ ఉత్తరం మళ్ళీ ఓసారి చదివి దానిని మడచి క్రింద పడవేశాడు. తన కెదురుగా నిలబడి ఉన్న భటుడి వంక చూసి నెమ్మదిగా అన్నాడు.

"సరే. నువ్వు వెళ్ళు. నేను కాసేపట్లో బయలుదేరి వస్తున్నానని చెప్పు. రఘువీర్‌ను కంగారుపడకుండా మెలగ మన్నానని చెప్పు."

భటుడు మళ్ళీ బాబాజీకి వినయంగా నమస్కారంచేసి బయటికి వెళ్ళాడు. బాబాజీకూడా గదిలోంచి బయటికి వచ్చాడు. అతని మనస్సు ఆలోచనతో నిండి ఉంది. ఏపని చెయ్యడానికీ మనస్సు సరిగా స్వాధీనంలో ఉన్నట్టులేదు.

బాబాజీ బయటికి రాగానే ఒక భటుడాయన దగ్గరకు వచ్చి నిలబడ్డాడు.

"ఒక గుర్రాన్ని సిద్ధం చేయించు. నేను వెంటనే బయటికి వెళ్ళాలి," అని భటుడి కాజ్ఞాపించి ఇంటి లోపలికి నడిచాడు.

కొంతసేపటికి దుస్తులు మార్చుకుని బాబాజీ వెనక్కి వచ్చాడు.

"గుర్రం సిద్ధంగా ఉంది," అన్నాడు భటుడు.

బాబాజీ తిన్నగా భవనంలోంచి బయటికి వచ్చాడు. కాపలా భటులను జాగ్రత్తగా ఉండమని ఓసారి హెచ్చరించి గుర్రం దగ్గరికి వెళ్ళాడు. మరుక్షణంలో గుర్రం మీద భూగృహం వైపు ప్రయాణం ప్రారంభించాడు.

బాబాజీ రఘువీర్‌కి సంబంధించిన ఆలోచనలలో మునిగి పోయాడు. వివాహంతోపాటే రఘువీర్‌కు పట్టాభిషేకం

కూడా చేయించితే పోతుంది. ఈ ఆపత్కాలంలో అతనికి తోడుగా మంత్రిసాధు గాని, సమరసింహుడు గాని లేకపోవడం నిజంగా బాధపడాల్సిన విషయమే.

బాబాజీ మనస్సు ఆలోచనలతో ఉరకలు వేస్తోంది. గుర్రం అడవులు దాటుకుంటూ వేగంగా పరుగులు తీస్తోంది.

## 10

బయట చీకటి అలముకోవడంవల్ల ఆ గదిలో మరింత చీకటిగా ఉంది. ఒక మూలగా వెలుగుతున్న దీపం ఆ చీకటిని పారద్రోలడానికి ప్రయత్నిస్తోంది.

మంత్రి సాధు ఎదురుగా కూర్చుని ఉన్న బికారి వంక మందహాసపూర్వకంగా చూశాడు.

"మనం తలపెట్టిన వాటిలో రెండు కార్యాలు నెరవేరాయన్నమాట. ఒకటి సమరసింహుడిని బంధించడం, రెండోది మహారాజును పరలోకానికి పంపడం."

"ఔను. ఈ రెండు పనులూ సునాయాసంగానే జరిగాయి," అన్నాడు బికారి నవ్వుతూ.

"ఇప్పుడిక మనం చెయ్యవలసిన పనులను గురించి ఆలోచించాలి. ముఖ్యంగా రఘువీర్ వివాహవిషయం. ఈ పని నెరవేరాలంటే నేను బయటపడక తప్పదు," అంటూ సాధు కాసేపాలోచించాడు.

బికారి ఏమీ మాట్లాడకముందే సాధు మళ్ళీ ప్రశ్నించాడు.

"బాబాజీ రఘువీర్ దగ్గరకు వచ్చాడన్నావు కదూ? ఏమిటక్కడి విశేషాలు?"

"ఏమీ లేవు. ఆ ఇద్దరూ సమయానికి మీరూ, సమర సింహుడు అక్కడ లేకపోయినందుకు చాలా విచారించారు."

"బాబాజీ మనల్ని అనుమానించలేదు కదా?"

"లేదు. ఆయన ముఖ్యంగా మహారాజుగారి ఆకస్మిక మరణానికి సంబంధించిన విచారంలో మునిగిపోయాడు."

"పాపం ఆయన ధర్మాత్ముడు. సాధారణంగా ఇతరుల విషయాలలో జోక్యం కలిగించుకోడు. ఇతరులను అంత సులభంగా అనుమానించడు కూడా. అయితే తాను చేయ తలచుకున్న పని, అది ఎంత కష్టమైనదైనాసరే, చేసి తీర తాడు."

"ఆయనే మహారాజుగారి అంత్యక్రియలవీ జరిపించాడు. రఘువీర్‌కి ఆయన్ని చూడగానే ఎంతో ధైర్యం కలిగినట్ట యింది."

సాధు కాసేపు మౌనం వహించి మళ్ళీ అన్నాడు.

"ఇందు తండ్రికి మహారాజుగారి మరణాన్ని గురించి రాయి. మన ప్రయత్నం ఇక సులభంగానే కొనసాగు తుందని తెలియచెయ్యి."

"అలాగే రాస్తాను," భికారి అన్నాడు.

"మనం రాజవైద్యుడిని ఒక కంట చూడవలసిన అవసరం ఉంది. వీలయితే అతనిని యముడి దగ్గరికి పంపడం మంచిది. లేకపోతే మన రహస్యాన్ని ఎప్పటికైనా బయట పెట్టవచ్చు.

ఈ విషయంలో మనం ముందుగానే జాగ్రత్త పడడం మంచిది."

"అందుకు తగిన ఏర్పాటు నేను ముందుగానే చేశాను. మహారాజు పోగానే రాజవైద్యుడు చనిపోవడం ప్రజలలో అనుమానాన్ని, కలవరాన్ని లేపవచ్చు. అందుకే కొంత తాపీగా, ఆలస్యంగా ఆ పని చూడవచ్చు."

"ఔను. నువ్వు చెప్పిన మాట నిజమే," అంటూ సాధు తన ఆసనంమీదినించి లేచాడు. బికారి కూడా లేచి నిలబడ్డాడు.

"నేనిక రఘువీర్ దగ్గరికి వెళ్తాను. మహారాజుగారి మృతికి విచారిస్తున్నవాడిలా నటిస్తాను. అనంతరం రఘువీర్ వివాహ ప్రస్తావన తెచ్చి అనుకున్న ప్రకారం జరిగేలా చూస్తాను. ఈలోపు ఇక్కడి పనులన్నీ చూసుకో. చాలా జాగ్రత్తగా ఉండాలి సుమా! అనుచరుల నందరినీ జాగరూకులై ఉండమని హెచ్చరించు," అన్నాడు సాధు.

బికారి అంగీకార సూచకంగా తల ఊపాడు. సాధు బికారి వంక చూసి మందహాసం చేసాడు.

"మనం అనుకున్న ప్రకారం ఈ రెండు మూడు పనులు కూడా జరిగాయంటే మనకు ఎదురుండదు. అప్పుడు మన కంటే అదృష్టవంతులు ఎవరూ ఉండరనే అనుకోవచ్చు." అన్నాడు సాధు మళ్లీ.

కాసేపట్లో సాధు ఆ గదిలోంచి సొరంగంలోకి వచ్చాడు. అక్కడినించి రహస్యంగా బయటపడి తిన్నగా భూగృహం వైపు కాలినడకన ప్రయాణం ప్రారంభించాడు.

సాధు భూగృహం చేరుకునేసరికి అక్కడ గంభీరమైన నిశ్శబ్దం ఆవరించి ఉంది. అతను లోపలికి ప్రవేశించగానే కాపలాభటులు అతనివంక ఆశ్చర్యంగాను, విచారంగాను చూశారు.

విచారంతో క్రుంగిపోతున్న ఆ భటులను పలకరించకుండానే మంత్రి ముందుకు సాగిపోయాడు. తన గది దగ్గరికి వెళ్ళగానే అక్కడ నిలబడి ఉన్న అతని భటుడు ఆశ్చర్య సంభ్రమాలతో అతనికి నమస్కారం చేశాడు.

"రఘువీర్ గారు గదిలో ఉన్నారా?" మంత్రి భటుడి నడిగాడు.

"ఉన్నట్టున్నారు," భటుడు సమాధానమిచ్చాడు.

"అయితే వెళ్ళి నేను వస్తున్నానని చెప్పు," అన్నాడు సాధు.

భటుడక్కడినించి రఘువీర్ గదివైపు వెళ్ళిపోయాడు. మంత్రి ఓసారి తన గదిలోకి వెళ్ళి నాలుగువైపులా కలయ చూశాడు. విశేషాలేమీ కనిపించకపోవడంతో బయటికి వచ్చి రఘువీర్ గదివైపు నడిచాడు.

యువరాజు రఘువీర్ తన గదిలో బాబాజీతో కూర్చుని ఉన్నాడు. మంత్రిసాధు వస్తున్నాడని భటుడు చెప్పగానే రఘువీర్‌కు, బాబాజీకి ఆనందాశ్చర్యాలు కలిగాయి.

సాధు తన గదిలో అడుగు పెట్టగానే రఘువీర్ ఉచితాసనం చూపించాడు. మంత్రి దానిమీద ఆసీనుడు కాగానే యువరాజతని వంక కొంచెం పరిశీలనగా చూసి అన్నాడు.

"ఇన్నాళ్ళు మీరు కనిపించకపోవడంతో చాలా కంగారు పడుతున్నాం. సాధారణంగా ఒక్క రోజయినా మహారాజు గారిని వదలి ఉండని మీరు ఆయన మరణ సమయంలో దగ్గర లేకపోవడం......"

వీర్ కళ్లలో నీళ్లు తిరిగాయి. ఆ పైన మాట్లాడలేకపోడు. మంత్రిసాధు కూడా తన కళ్లను ఒత్తుకుంటూ విచారంగా అన్నాడు.

"అంతా నా దురదృష్టం. ఆయన బ్రతికి ఉన్న సమయంలో ఆయనకు ఎంత సేవచేసిమాత్రం ప్రయోజనమేమిటి! ఆఖరి ఘడియల్లో ఆయనని చూసుకోలేకపోయాను. ఆయన నాపై చూపించిన గౌరవం, దయ నేనెన్నటికీ మర్చిపోలేను."

"గతించిన దానికి విచారించకండి. ఇంతకీ ఇన్నాళ్లు మీ రెక్కడ ఉన్నారో ఆశ్చర్యంగా ఉంది," బాబాజీ మంత్రి వంక చూస్తూ అన్నాడు.

"నా దురదృష్టమని ముందే చెప్పానుగా. రాజ్యంలో ఏం జరుగుతున్నదో నాకు తెలియడంలేదు. మొత్తానికి ఏదో ఒక మూల గూడుపుఠాణీ జరుగుతున్నదని నా అనుమానం. ఆ కుట్రకు నాయకు లెవరో నాకు తెలియదు. నే నిన్ని రోజులూ ఒక చీకటి గదిలో బందీగా ఉన్నాను. నన్ను బంధించిం దెవరో నాకు తెలియదు. ఎలా బంధించిందీ, ఎలా విడిచి పెట్టిందీకూడా తెలియదు. అంతా నాకే వింతగా ఉంది," అన్నాడు మంత్రి ఆశ్చర్యాన్ని ప్రదర్శిస్తూ.

బాబాజీ మంత్రి మాటలు విని మరింత ఆశ్చర్య పోయాడు.

"మీరు బంధింపబడడానికి, మహారాజు మరణానికి సంబంధం లేదుకదా ?" అన్నాడు అనుమానంకొద్దీ.

"ఏమో ! ఈ విషయంలో నాకూ అనుమానముంది. నేను లేకుండా చేసి ఆ సమయంలో మహా రాజుగారిపై శత్రువులు అఘాయిత్యం తలపెట్టారేమోనని" అన్నాడు అనుమానంగా మంత్రి.

"కాని ఆయన సహజంగా వ్యాధివల్ల చనిపోయారనీ, హత్యగాని ఆత్మహత్యగాని ఆస్కారంలేదని రాజవైద్యు డన్నాడు," అన్నాడు రఘువీర్.

"రాజవైద్యుడు పరీక్షించి చెబితే ఇంకా మనం అనుమా నించాల్సిన అవసరంలేదు. అతను చాలా నమ్మకమైన వైద్యుడు," అన్నాడు మంత్రిసాధు.

కాసేపాగదిలో నిశ్శబ్దం ఆవరించింది. ఏం మాట్లాడ డానికి విషయాలు కనిపించలేదు. చివరికి బాబాజీ మంత్రి వంక చూస్తూ అన్నాడు.

"పాపం మహారాజుగారు రఘువీర్ వివాహం కాక ముందే దివంగతులయ్యారు. ఆయన తలపెట్టిన ఆ శుభ కార్యాన్ని మీరు కొనసాగించాలి. అనంతరం రఘువీర్ పట్టాభిషేకం కూడా మీ చేతులమీదుగానే జరపాలి. రాజ్యంలో అనుభవజ్ఞులు మీరేగా."

మంత్రిసాధు విచారానందాలు ముప్పిరికొంటున్న కంఠంతో అన్నాడు.

"ఈపనులు చేయవలసిన బాధ్యత నాదేనని నాకు తెలుసు. మీ సాయం కూడా ఈ సందర్భంలో అపేక్షణీయం."

"నేనూ చేతనయినంతవరకు తోడ్పడతాను. అయితే ముఖ్యంగా కార్యభారం వహించాల్సింది మీరేగా. మీ తర్వాతనే మేమందరమూను. సమరసింహుడు కూడా ఎక్కడా కనిపించడంలేదని తెలుస్తోంది కూడా," అన్నాడు బాబాజీ.

సమరసింహుడి పేరు వినగానే మంత్రి కొంచెం కంగారు పడ్డాడు. కాని వెంటనే ఆ కంగారును అణచుకుని అన్నాడు.

"సమరసింహుడు ఇప్పుడు కనిపించక పోవడమే కాదు; చాలా కాలంనించి కనిపించడంలేదు. అతనికి నా మీద చాలా కోపంకూడా."

బాబాజీ మంత్రి ముఖం వైపు చూశాడు.

"మీకు కనిపించకపోయినా అతనీ మధ్య వరకు నాకు కనిపిస్తూనే ఉన్నాడు. కొద్ది రోజులుగా అతని జాడేలేదు. ఏమైందీ తెలియదు. అతని జాడ తెలుసుకోడానికి ఎవరినైనా నియోగించమని నేను రఘువీర్ గారిని కోరాను కూడా," అన్నాడు.

"కాని ప్రయోజనంలేదు. అతను స్వచ్ఛందంగా కావాలని దాక్కుంటున్నప్పుడు మనం వెదికించి లాభమేమిటి?" మంత్రి అడిగాడు.

బాబాజీ ఆ ప్రశ్నకు సమాధానమివ్వలేదు. ఆయనకు బదులుగా రఘువీర్ సాధు వంక చూస్తూ అన్నాడు.

"రాజ్యంలో ఏదో గూడుపుఠాణీ జరుగుతున్నదన్నారు మీరు; ఆ కుట్రదారుల విషయం తెలుసుకోవలసిన బాధ్యత మీమీదే ఉంది."

"అందుకు ప్రయత్నం చెయ్యడంవల్లనే ఇన్ని రోజులు శత్రువుల వద్ద చీకటి గదిలో బందీగా ఉండాల్సి వచ్చింది." మంత్రి వెంటనే అన్నాడు.

"కాని ఆ కుట్రదారుల జాడ ఏ మాత్రం తెలియ లేదుగా?" రఘువీర్ అడిగాడు.

"తెలియలేదు. అయితే వారిలో ఒక స్త్రీ, ముగ్గురు నలుగురు మగవాళ్లు ప్రముఖులుగా నాకు కనిపించారు. వాళ్ళందరూ మారువేషాలలో ఉన్నందువల్ల ఎవరో నాకు తెలియలేదు. వాళ్ళు కుట్ర ఎందుకు పన్నుతున్నారో మరి!" ఆశ్చర్యాన్ని నటిస్తూ అన్నాడు మంత్రి సాధు.

తిరిగి గదిలో నిశ్శబ్దం ఆవరించింది. అందరూ మౌనం వహించారు. అప్పటికి బాగా ప్రొద్దుపోయింది. అలసటతో పాటు నిద్రకూడా ముగ్గురినీ ఆక్రమించుకోడానికి సిద్ధంగా ఉంది.

— (o) —

భూగృహాధిపత్యంకోసం జరుగుతున్న కుట్రలేమిటి? సమరసింహు డేమయ్యాడు? రఘువీర్ వివాహం ఎలా పరిణమించింది? తర్వాత ఏం జరిగింది? మొదలైన విషయాలు మహామాయ 21వ పుస్తకం 'తారుమారు'లో చదవండి.

20 వ భాగాన్ని అన్న ప్రకారం 28వ తేదీ వెలువ రించాం. కాని సగం మంది ఏజెంట్లు కూడా డబ్బు పంపలేదు. ఇక దిగువ ప్రకటన ప్రకారం సక్రమంగా సంకాలంలో డబ్బుతో పాటు ఆర్డర్లు పంపగలరని ఆశిస్తాం.

జులై 7 వ తేదీ లోపుగానే
మహామాయ-21

# తారుమారు

జులై 15 వ తేదీ లోపుగా
మహామాయ-22

# అశ్రుధార

తప్పక వెలువడతాయి.

ఏజెంట్లు సకాలంలో ఆర్డర్లు పంపే విషయంలో మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాం.

---

విజ్ఞాన సాహితి
టి. నగర్ మద్రాసు-17

జూలై సంచికకు వెంటనే ఆర్డర్లు పంపండి !

# కథానిక

## తెలుగు డైజెస్ట్

ఎడిటర్ : కనక మేడల

మహాభారతం - భీమజరాసంధుల యుద్ధగాథ

ఆఖరి పిలుపు - డిటెక్టివ్ సీరియల్

రాజు - రాణి - రవీంద్రనాథఠాగూర్ కథ

ఒక పిల్లల కథ

ఉమర్ ఖయ్యాం పాటలు, మరువలేనిక్షణాలు కథ,

భానుడైరీ - వెండితెర విశేషాలు, చిత్రాలు

ఇంకా ఎన్నెన్నో రసవత్తర రచనలు

సాటిలేని త్రివర్ణ ముఖచిత్రం

వెల : 40 నయాపైసలు

విజ్ఞాన సాహితి

టి. నగర్ :: మద్రాసు-17

మాయాలకు, మంత్రాలకు చోటులేని ఈ సీరియల్ నవల
పాఠకలోకాన్ని విశేషం .. అలరిస్తున్నదంటే,
అందుకు కారణాలను పాఠకులే ఊహించ
గలరు. రచయిత కల్పనాశక్తి. రచనా
పటిమ. శైలి ప్రముఖంగా
ప్రశంసించదగిన
విషయాలు.

*

| | | |
|---|---|---|
| ఈ విశిష్టమైన సీరియల్ నవలను మీరూ తప్పక చదవండి | మహామాయ<br>20<br>ఛద్మవేషి | వెంటనే దానిపై మీ అభిప్రాయాన్ని మాకు తెలియచేయండి. |

*

ఎన్ని అవాంతరాలు వచ్చినా గూఢచారులు వెనుకాడబోరు. ఎంత బలవంతులైన శత్రువుల మధ్యనైనా చొచ్చుకుపోగలరు. ప్రఖ్యాతి గూఢచారి యముమూత వినోదాత్మకమైన గాథ అంతిమ ఘట్టాలలో పడుతున్న సమయంలో పునహ మీరు సీరియల్ను చదివి ఆనందించండి.

A VIGNANA SAHITI PUBLICATION IN TELUGU